www.flashindianews.com
# ఫ్లాష్ ఇండియా
FLASH INDIA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. APTEL/2010/33229
TELANGANA RISING 2047
సంపుటి : 17 | సంచిక :34 | ఆదివారం 01.03.2026 | ఎడిటర్ :కొమరాజు శ్రీనివాసులు | పేజీలు :08 | వెల : రూ 2/-



# ఇది మీ ప్రభుత్వం..

## మీ కష్టసుఖాల్లో తోడుంటాం

- దేశం వెలుపల జరిగే ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించవు
- బాధితుల కుటుంబాల పరిస్థితిని చూసి రాష్ట్ర కేబినెట్ ప్రత్యేకంగా సాయం
- ఆపద సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా
- ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా
- గాయపడిన ఒక సర్వైవర్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు

02

## శారదాపీఠం భూములపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

- సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం
- మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచన
- భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మికసాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం...

## కాకినాడ పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా భూములు పీఠానికే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి చేసిన కేటాయింపులు రద్దు చేశారు. సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మికసాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని.. ఇది వారి వినతి మేరకు జరిగిన నిర్ణయమని నివేదికలు చెబుతున్నాయి.

**కాకినాడ పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి**


అనంతరం కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 21 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

# యుద్ధం మీరు మొదలు పెట్టారు..

## స్కూల్ పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం..

## 36 మంది విద్యార్థులు మృతి

- టెహ్రాన్లో పేలుళ్ల శబ్దాలు ఖమేనీ ఆఫీసు సమీపంలో బ్లాస్టింగ్
- ఇజ్రాయెల్ ఎయిర్ స్పేస్ బంద్ టెల్ అవీవ్లో హెచ్చరిక సైరన్లు
- లాక్ డౌన్ ప్రకటించిన ప్రభుత్వం



ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు దేశవ్యాప్తంగా సుమారు 30కి పైగా కీలక ప్రాంతాలపై ఇజ్రాయెల్-అమెరికా వైమానిక దళాలు ఉమ్మడిగా క్షిపణి దాడులకు దిగాయి. ఎవరూ ఊహించని రీతిలో జరిగిన ఈ మెరుపు దాడులతో టెహ్రాన్ సహా ఇతర నగరాలు బాంబుల మోతతో దద్దరిల్లాయి. ముఖ్యంగా సైనిక స్థావరాలే లక్ష్యంగా జరిగిన ఈ దాడులు ఇరాన్ రక్షణ వ్యవస్థను గట్టిగా దెబ్బతీశాయి. మిలటరీ స్థావరాలే లక్ష్యంగా ఎటాక్స్.. లయన్స్ రోర్ పేరుతో ఇజ్రాయెల్ ఆపరేషన్, టెహ్రాన్, ఇస్ఫహాన్ సహా కీలక నగరాల్లో ఈ దాడులు జరిగాయి. ఇరాన్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ లక్ష్యంగా సాగుతున్న ఈ దాడులతో ఇస్ఫహాన్ లో భారీ పేలుళ్లు సంభవిస్తున్నాయి.ఈ దాడులపై ఇరాన్ ప్రభుత్వం అత్యంత ఘాటుగా స్పందించింది. 05

# ఈడీ కేసు కూడా కొట్టేస్తారా?

హాట్ టాపిక్ గా మారిన లిక్కర్ స్కాం ఫైల్స్

కేజీవాల్, సిసోడియా, కవితకు మరో ఊరటకు చాన్స్!

ప్రాథమిక కేసే లేనప్పుడు - పీఎంఎల్డీఏ నిలబడదన్న న్యాయ నిపుణులు

- గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల ప్రస్తావన
- తెరపైకి విజయ్ మదన్ లాల్ చౌదరి Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
- ఇప్పటికే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సీబీఐ
- తీర్పుపై స్టే ఇస్తేనే ఈడీ కేసు కొనసాగే అవకాశం

03

లిక్కర్ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేటు పెద్ద ఎదురుదెబ్బ తగిలే పరిస్థితి ఏర్పడింది. ముందస్తు నేరానికి సంబంధించిన సీబీఐ కేసును ప్రత్యేక కోర్టు కొట్టి వేయడంతో, దాని ఆధారంగా నమోదు చేసిన ఈడీ కేసు కూడా నిలబడదని న్యా యనిపుణులు చెబుతున్నారు. ఈ పరిణామంతో మాజీ ఎమ్మెల్సీ కవిత సహా ఇతర నిందితులకు...







# బిచ్చగాళ్ల పేర్లతో అకౌంట్స్..

- కుబేరా సీన్ రిపీట్.. బిచ్చగాళ్ల పేర్లతో అకౌంట్స్..
- 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' తో వెలుగులోకి
- సైబర్ నేరగాళ్లను పట్టుకునేందుకు 'ఆపరేషన్ క్రాక్‌డౌన్'
- బిచ్చగాళ్లు, చిన్న చిన్న పనులు చేసుకునే వారి పేర్లతో బ్యాంకు ఖాతాలు ఓపెన్
- పోలీసులకు ఏ మాత్రం డౌట్ రాకుండా సైబర్ నేరాలు

02



# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ..



- తెలంగాణలో.. హెచ్పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్
- మూడు నెలల పాటు కొనసాగింపు
- బాలికలు, మహిళలు ఉపయోగించుకో వాలన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

02

# దాహం..కేకలు

## వేసవికి ముందే అడుగంటిన భూగర్భ జలాలు

- వేసవికి ముందే అడుగంటిన భూగర్భ జలాలు
- నీళ్లు పాతాళానికి పడిపోవడంతో మూగబోయిన బోర్లు
- బిందెడు నీళ్ల కోసం ప్రజల పాట్లు
- జలమండలి అందించే నీళ్లే ఇక దిక్కు
- ప్రధాన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల పై ప్రజల చూపు
- ఈ సీజన్లో కోట్ల రూపాయల నీటి వ్యాపారం


02

గ్రేటర్లో తాగునీటికి టిడి కటకట

నీళ్లు పాతాళానికి పడిపోవడంతో మూగబోయిన బోర్లు

వేసవి రాకుండానే గ్రేటర్ హైదరాబాద్కు తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. అనేక ప్రాంతాల్లో ప్రజలు బిందెడు నీటి కోసం అల్లాడుతున్నారు.. జలమండలి వడితే పేవుల్లో ఒత్తిడి తగ్గడంతో నల్లాలో వచ్చే నీళ్లతో కనీసం రెండు బిందెలు కూడా నిండటం లేదని నగర జనం వాపోతున్నారు.





# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

- మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య
- ఇంట్లోనే ఉరేసుకుని అఘాయిత్యం
- మెంటల్ స్ట్రెస్తోనే ఈ రాంగ్ స్టెప్ తీసుకుంటున్నానని సూసైడ్నోట్లో వెల్లడి
- వికారాబాద్లో విషాదం

06

# విద్యపై రాజకీయాలు వద్దు

- హరీశ్ కు విద్యపై మాట్లాడే నైతిక హక్కు లేదు
- కమిషన్ రిపోర్ట్ మొదటి పేజీ కూడా చదవలె
- కమిటీలో పీహెచ్ఐలు, అనుభవజ్ఞులైన విద్యావేత్తలున్నారు
- విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



03

# కూల్చడమే మీ ప్రభుత్వ పాలసీనా..?



## కేసీఆర్ ఆనవాళ్లు చెరపడం అంటే గుళ్లు, గోపురాలు తొలగించడమేనా?

- విశాఖ శారద పీఠాన్ని కూల్చడమంటే భక్తుల మనోభావాలు దెబ్బతీయడమే
- రేవంత్ అల్లుడి క్రషర్ దందా కోసం దేవుడి
- భూములను లాక్కుంటారా మాజీ మంత్రి హరీశ్ రావు
- హెచ్ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు
- అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారు

03

# విద్యాకమిషన్లో అర్బన్ నక్సల్స్

- రేవంత్ రెడ్డి మాజీలను ప్రోత్సహిస్తుండు
- టీచర్ల జీతాలు తగ్గించాలనడం సిగ్గు చేటు
- రిటైర్డ్ ఐఏఎస్ కు క్షేత్ర స్థాయి సమస్యలెలా తెలుస్తయ్
- పాస్ మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

03



# బిచ్చగాళ్ల పేర్లతో అకౌంట్స్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఇటీవల తెలుగులో వచ్చిన కుబేరా సినిమా చూశారు కదా!! సేమ్ టు సేమ్ అదే తరహాలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. బిచ్చగాళ్లు, చిన్న చిన్న పనులు చేసుకునే వారి పేర్లతో బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయిస్తున్నారు. పోలీసులకు ఏ మాత్రం డౌట్ రాకుండా సైబర్ నేరాలు చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. కానీ ఆపరేషన్ క్రాక్ డౌన్ పేరుతో రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు.. సైబర్ నేరగాళ్ల భరతం పట్టారు. ఏకంగా 500 మందిని అరెస్ట్ చేశారు.తెలంగాణలో రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సైబర్ కేటుగాళ్లు ఎక్కడో ఉండి.. ఇక్కడి వారిని మోసం చేస్తున్నారు. దర్జాగా తమ అకౌంట్లకు డబ్బులు బదిలీ చేసుకుంటున్నారు. ఆయా అకౌంట్లను ట్రాక్ చేసినా ఉపయోగం ఉండడం లేదు. దీంతో అలాంటి మ్యూల్ అకౌంట్లపై పోలీసులు దృష్టిసారించారు. సైబర్ నేరగాళ్లను పట్టుకునేందుకు 'ఆపరేషన్ క్రాక్ డౌన్' పేరుతో ప్రత్యేక డ్రైవ్ స్టార్ట్ చేశారు.ఈ ఆపరేషన్ లో భాగంగా తొలి దశలో రాష్ట్రంలోని 16 జిల్లాలు/యూనిట్లలో మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. TGCSB నిర్వహించిన డేటా విశ్లేషణ ప్రకారం 2025 సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం 4,775 మ్యూల్ ఖాతాలు కార్యకలాపాలు నిర్వహించినట్లు గుర్తించారు. ఇందులో భాగంగా 137 బ్యాంకు శాఖల్లో తెరిచిన 1,888 అనుమానాస్పద మ్యూల్ ఖాతాలను అధికారులు తనిఖీ చేశారు. దేశవ్యాప్తంగా నమోదైన 9,431 సైబర్ నేరాలతో ఈ ఖాతాలకు సంబంధాలు ఉన్నట్లు తేలింది. అందులో 782 కేసులు తెలంగాణకు చెందినవిగా గుర్తించారు పోలీసులు..ఈ సంయుక్త తనిఖీల్లో 512 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కూడిన 137 బృందాలు పాల్గొన్నాయి. బ్యాంకు శాఖలను సందర్శించి అనుమానాస్పద ఖాతాదారుల KYC వివరాలను సేకరించి పరిశీలించారు. ప్రాథమిక తనిఖీల్లో కొన్ని శాఖల్లో వందల సంఖ్యలో మ్యూల్ ఖాతాలు ఉండటం గమనించడంతో బ్యాంకు సిబ్బంది సహకారం, సంఘటిత నెట్ వర్క్ పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు హైదరాబాద్ సుల్తాన్ బజార్ కు చెందిన ఒకే బ్యాంక్ ఖాతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన 496 సైబర్ కేసులతో సంబంధం ఉన్నట్లు బయటపడింది.సూర్యాపేట జిల్లాలో 4 బ్యాంకు శాఖల్లో మొత్తం 298 ఖాతాలు అనేక నేరాలకు లింక్ ఉన్నట్లు గుర్తించారు. అవసరమైన చోట్ల కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సైబర్ నేరగాళ్లకు అకౌంట్లో అందిస్తున్న దాదాపు 500 మంది పైచిలుకు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వీళ్లంతా కొందరు తెలిసి సైబర్ నేరగాళ్లకు సాయం చేస్తే.. కొందరు తెలియకుండా సహాయం చేశారు. తెలిసి సహాయం చేసిన వాళ్లపైన కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. తెలంగాణలో సైబర్ నేరాలను సమూలంగా అణచివేయడానికి ఈ ఆపరేషన్ కీలకంగా మారనుందని పోలీసులు తెలిపారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. శనివారం హైదరాబాద్ లోని కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిలో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్ ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం రాబోయే మూడు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని మంత్రి వెల్లడించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఈ టీకా ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.కాగా, నేటి నుంచి నెల రోజుల పాటు అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఈ టీకాలు అందుబాటులో ఉండనున్నాయి. మొదటి నెల పూర్తయిన తర్వాత, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ హెచ్ పీవీ వ్యాక్సినేషన్ అందుబాటులోకి వస్తుంది. గర్భాశయ క్యాన్సర్ ముప్పు నుంచి బాలికలను, మహిళలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వైద్య నిపుణులు స్వాగతిస్తున్నారు. అర్హులైన వారు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# బాధితులకు భరోసగా..

## నిబంధనలు ఉల్లంఘిస్తే టీజీరెరా ఉక్కుపాదం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీరెరా) రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్, డెవలప్ మెంట్) చట్టం అమలు చేయడమే కాదు.. బాధితులకు భరోసా కల్పించింది. నిబంధనలు ఉల్లంఘించినందుకు పెనాల్టీ వేయడమే కాదు.. పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయించి వినియోగదారులకు అండగా నిలిచింది. టీజీరెరా బడాబాబుల పక్షం కాదు.. బాధితుల పక్షమని నిరూపించింది.

**చట్టానికి పదును...**

రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్, డెవలప్ మెంట్) చట్టం 2016లోని సెక్షన్ 7, 8 ప్రకారం చర్యలు తీసుకుని పెండింగులో ఉన్న 'జయా ప్లాటినం' ప్రాజెక్ట్ ను విజయవంతంగా పూర్తి చేయించింది. జయత్రి ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో రిజిస్టర్ అయిన ఈ ప్రాజెక్ట్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని బౌరంపేట్ గ్రామం, దుండిగల్ మున్సిపాలిటీలో ఉంది. ఈ జయా ప్లాటినం ప్రాజెక్ట్ తెలంగాణ రెరా వద్ద రిజిస్ట్రేషన్ నంబర్ P02200003688 కింద నమోదైంది. మొత్తం 60 ఫ్లాట్లతో రూపొందించిన ఈ ప్రాజెక్ట్.. 2022 జూన్ నాటికి సుమారు 66 శాతం పనులు పూర్తి చేసుకుంది. కానీ బిల్డర్ చేతులెత్తయ్యడంతో నిర్మాణం పూర్తిగా నిలిచిపోయింది. మెజార్టీ ఫ్లాట్లు కొనుగోలుదారుల పేరు మీద రిజిస్ట్రేషన్ అయినప్పటికీ పనులు ఆగిపోయాయి.

**ప్రమోటర్ చేతులెత్తేయడంతో...**

ప్రమోటర్ గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయడంలో విఫలమవడంతో బాధితులు టీజీరెరాను ఆశ్రయించారు. ప్రమోటర్ నిర్దేశిత గడువులో ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయాడని.. స్పష్టమైన పూర్తి ప్రణాళికను ఇవ్వలేదని అథారిటీకి ఫిర్యాదు చేశారు. అథారిటీ ఆదేశాల మేరకు ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇస్కీ) తనిఖీ చేపట్టి, నివేదికను రెరాకు సమర్పించింది. ప్రాజెక్ట్ నిర్మాణం ఆగిపోయిందని, మిగిలిన పనులకు అధిక సమయం, నిధులు అవసరమని నివేదికలో తేలింది. ప్రమోటర్ తన ఆర్థిక స్థోమతను నిరూపించుకోవడంలో, సరైన పునరుద్ధరణ ప్రణాళికను సమర్పించడంలో విఫలమవడంతో అథారిటీ 30 ఏప్రిల్ 2024న సదరు ప్రాజెక్ట్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనల ఉల్లంఘన, ఆర్థిక అసమర్థత కారణంగా ప్రమోటర్ ను 'డీఫాల్టర్'గా ప్రకటించి, ఇతర ప్రాజెక్టుల నుంచి నిషేధించడమే కాకుండా, వివిధ ప్రాజెక్టులలో జరిగిన నిబంధనల ఉల్లంఘనలకుగాను రూ.2,36,83,156 జరిమానా విధించింది. ఈ డీఫాల్ట్ ప్రకటనను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రెరాలకు పంపించిన టీజీరెరా.. ఈ ప్రమోటర్ కు ఎటువంటి కొత్త అనుమతులు ఇవ్వొద్దని హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ వంటి పట్టణాభివృద్ధి సంస్థలకు అథారిటీ లేఖలు రాసింది.

**కొనుగోలుదారుల సంఘం ఏర్పాటు...**

సెక్షన్ 7 కింద రిజిస్ట్రేషన్ రద్దు చేసిన అనంతరం కొనుగోలుదారుల సంఘం ద్వారా ప్రాజెక్ట్ ను పూర్తి చేయడానికి అథారిటీ చట్టంలోని సెక్షన్ 8ని వర్తింపజేసింది. ఫ్లాట్ యజమానులు మెజారిటీ సమ్మతితో 'జేపీ వెల్ఫేర్ అసోసియేషన్'ను ఏర్పాటు చేసి, మిగిలిన పనులను పూర్తి చేయడానికి ఒక స్పష్టమైన ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రతిపాదనలో ఆర్థిక ప్రణాళిక, ప్రత్యేక బ్యాంకు ఖాతా, పనులు పూర్తి చేయడానికి నిర్ణీత కాలపరిమితి వంటి వివరాలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, ప్రతిపాదన సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాత, అథారిటీ నిబంధనల పర్యవేక్షణలో ప్రాజెక్ట్ ను పూర్తి చేయడానికి అసోసియేషన్ కు అనుమతి ఇచ్చింది. ఈ పర్యవేక్షణలో మిగిలిన 34 శాతం పనులు విజయవంతంగా పూర్తి కావడమే కాకుండా, ప్లానింగ్ అథారిటీ నుండి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఓసీ) కూడా లభించింది. ఈ ప్రక్రియ ద్వారా నిలిచిపోయిన ప్రాజెక్టులను చట్టబద్ధంగా పూర్తి చేయవచ్చని తెలంగాణ రెరా నిరూపించడమే కాకుండా, కొనుగోలుదారులకు న్యాయం చేకూర్చి రియల్ ఎస్టేట్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచింది.

# ఇది మీ ప్రభుత్వం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** గతేడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్ కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

**మీ కష్టాల్లో తోడుంటాం:**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణంగా దేశం వెలుపల జరిగే ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించవు. కానీ ఈ ప్రమాదం ఎంతటి విషాదకరమైనదో గుర్తించి బాధితుల కుటుంబాల పరిస్థితిని చూసి రాష్ట్ర కేబినెట్ ప్రత్యేకంగా ఈ సాయం చేయడానికి నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఆపద సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఇది మీ ప్రభుత్వం, మీ కష్టసుఖాల్లో తోడుంటుందని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ను మదీనాకు పంపినట్లు సీఎం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మజిద్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా తదితరులు పాల్గొన్నారు.

**శారదాపీఠం భూములపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా భూములు పీఠానికే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జల మండలికి చేసిన కేటాయింపులు రద్దు చేశారు. సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మికసాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని.. ఇది వారి వినతి మేరకు జరిగిన నిర్ణయమని నివేదికలు చెబుతున్నాయి.

**కాకినాడ పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి**

అనంతరం కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 21 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

# దాహం..కేకలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** వేసవి రాకుండానే గ్రేటర్ హైదరాబాదు తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. అనేక ప్రాంతాల్లో ప్రజలు బిందెడు నీటి కోసం అల్లాడుతు న్నారు.. జలమండలి వదిలే పైపుల్లో ఒత్తిడి తగ్గడంతోన ల్లాలో వచ్చే నీళ్లతో కనీసం రెండు బిందెలు కూడా నిండటం లేదని నగర జనం వాపోతున్నారు. నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడు గంటిపోయాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ జోన్ 2 పరిధిలోని అమీర్పేట, సనత్నగర్ వంటి ప్రాంతాల్లో బోరుబావులు ఎండిపోతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత వేసవిలో నీటి ఎద్దడికి దారితీసే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అమీర్పేట సర్కిల్ పరిధిలో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది.

**ట్యాంకర్లే దిక్కు**

ఇప్పటికే నీటి ట్యాంకర్ల వ్యాపారం జోరందుకుంది. అపార్ట్ మెంట్స్, నివాస గృహాల్లో నీటి ఎద్దడి తలెత్తడంతో ప్రజలు ట్యాంకర్లపై వైపు పరుగులు పెడుతు న్నారు.. జలమండలి ట్యాంకర్లను బుక్ చేసుకుంటే ఆ నీళ్లు వచ్చేందుకు క నీసం 8 గంటల నుంచి 12 గంటల సమయం పడుతుంది. దీంతో ప్రజలు ప్రైవేటు ట్యాంకర్స్ ను ఆశ్రయిస్తున్నారు. దీంతో వాటి ధరలకు రెక్కలొచ్చాయి.. సాధారణ రోజుల్లో అయిదువేల లీటర్ల నీళ్ల ట్యాంకర్ కు రూ.500 నుంచి రూ.600 వసూలు చేసేవారు.. ఈ వేసవి సీజన్ రెండు వందల రూపాయిలు పెంచేశారు. దీంతో వినియోగదారులు లబోదిబో అంటున్నారు.

**ముందస్తు జాగ్రత్తలు అవసరం**

భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. జల మండలి సరఫరా చేసే నీటిపైనే ఆధారపడటం కాకుండా, వర్షపు నీటిని ఒడిసిపట్టే ఇంకుడు గుంతలను నిర్మించుకోవా లని అధికారులు కోరుతున్నారు. అధికారులు సైతం అనుమ తి లేని బోరు తవ్వకాలపై నిఘా పెట్టి, నీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిరుపయోగంగా స్టాటిక్ ట్యాంకులు.. నీటి ఎద్దడిని తట్టుకోవడానికి గతంలో ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సౌకర్యాలు

ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి గతంలో అన్ని బస్తీల్లో స్టాటిక్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. శివాజీనగర్ వంటి ప్రాంతాల్లో ఇవి ప్రస్తుతం ఎటువంటి ఉపయోగం లేకుండా పడి ఉన్నాయి. కొన్ని చోట్ల ట్యాంకులకు నీటిని అందించే పైపులైన్లు దెబ్బతినడం, మరికొన్ని చోట్ల నిర్వహణ లోపం వల్ల ఈ వ్యవస్థ విఫలమైంది.

**కొత్త బోరు పడదు.. పాత బోర్లలో నీళ్లు రావు**


అమీర్పేట డీకే రోడ్డు ప్రాంతంలో ఏకంగా 1400 అడుగుల లోతున బోరు వేసినా చుక్క నీరు పడటం లేదు. సనత్నగర్ ప్రాంతంలో నీటి కోసం కనీసం వెయ్యి అడుగుల లోతుకు వెళ్లాల్సి వస్తోందని గణాంకాలు చెబుతున్నాయి. ఖైరతాబాద్ జోన్2 పరిధిలోని అమీర్ పేట, సనత్ నగర్, ఎస్ఆర్నగర్, వెంగళరావు నగర్, బేగంపేట ప్రాంతాల్లో భూగర్భజల మట్టాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. జలమండలి సెక్షన్ల పరిధిలోని ఇళ్లలో సుమారు 15 వేలకు పైగా బోర్లు ఉండగా, అందులో సగానికి పైగా ఎండిపోయినట్లు సమాచారం.

**ఎలాపడితే అలా..**

నగరంలో భూగర్భ జలాలు అడుగంటడానికి ప్రధాన కారణం అడ్డగోలుగా జరుగుతున్న బోరుబావుల తవ్వకాలని అధికారులు భావిస్తున్నారు. నగరంలో దాదాపు 90 శాతం బోర్లు ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండానే తవ్వేస్తున్నారు. నిబంధనల ప్రకారం సంబంధిత మండల కార్యాలయం నుంచి అనుమతి పొందాల్సి ఉన్నప్పటికీ, రహదారులు, ఫుట్పాత్లపై కూడా ఇష్టారీతిన బోర్లు వేస్తున్నారు. అధిక సామర్థ్యం గల మోటార్లతో భూగర్భ జలాలను తోడేస్తుండటంతో జలమట్టం పూర్తిగా పడిపోతోంది.

# ఆ పాప జాతరలో చనిపోలేదు..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో 2 నెలల చిన్నారి మృతిచెందిన విషయం తెలిసిందే. కుల సంఘాల నిరసనలతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. తాజాగా ఈ ఘటనపై స్థానిక కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి కీలక వ్యాఖ్యలు చేశారు. 'మల్లన్న జాతరలో ఘర్షణ జరిగింది వాస్తవం.. కానీ ఆ పాప మృతికి ఘర్షణ కారణం కాదు.. ఫిబ్రవరి 18న ఘర్షణ జరిగితే.. 21న ఆ పాప మృతి చెందారు. ఆ పాప మృతి అత్యంత బాధాకరం.. కానీ మరణానికి అక్కడ ఘర్షణ కారణం కాదు. కొబ్బరి కాయలు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారనే అంశంలో గొడవ జరిగింది. పాప తండ్రి గణేష్ తాను ఎక్కువ ధరలకు కొననని గొడవకు దిగడంతో ఘర్షణ జరిగింది. అక్కడ గణేష్ కు, శ్రీనివాస్ రెడ్డి ల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ జరిగిన గొడవలతో పోలీసులకు రెండు వర్గాలు ఫిర్యాదు చేసుకున్నారు.అయితే.. గణేష్ కూతురు నెలల నిండక ముందే పుట్టింది. ఆమె లంగ్స్ సమస్యలతో బాధ పడుతోంది. ఆ కారణంగానే ఆ పాప మరణించింది. పాప మరణానికి జాతరలో జరిగిన ఘర్షణకు ఎలాంటి సంబంధం లేదు. ఘర్షణ జరిగిన మూడు రోజుల తర్వాత గణేష్ వాళ్ళు పాపను ఘర్షణలో చంపేసారని తప్పుడు ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా ఆ





పాప తల్లి ఎస్సీ కాదు.. అయినా కూడా వాళ్ళు అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తిరుపతి రెడ్డి వారి రాజకీయాల కోసం ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారు. దీనిని ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులు అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంది. ఎప్పుడూ ఎవరికీ కాంగ్రెస్ అన్యాయం చేయదు. చేస్తుంటే చూస్తూ ఊరుకోదు. అన్యాయంగా ఎవరూ బలి కావొద్దు అనేదే మా లక్ష్యం. చిన్న పాప మరణాన్ని రాజకీయం చేయొద్దు' అని మల్లు రవి విజ్ఞప్తి చేశారు.

# అది తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ మరియు జనరల్ కౌన్సిల్ మీటింగ్ 2025–26 కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమని, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్స్ కు పిలుపునిచ్చారు.

**రోడ్లు బలంగా ఉంటేనే పెట్టుబడులు..**

'ప్రభుత్వాలు ప్రణాళికలు వేస్తాయి. బడ్జెట్లు కేటాయిస్తాయి. ప్రాజెక్టులు ప్రకటిస్తాయి. కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మీరు. మీరు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయి. మీరు నిర్మించే వంతెనలు దూరాలను తగ్గిస్తాయి. మీరు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయి. అందుకే నిర్మాణ రంగం అంటే నాకు కేవలం కాంట్రాక్ట్ కాదు - అది రాష్ట్ర నిర్మాణం. అభివృద్ధికి ప్రధాన పునాది మౌలిక వసతులే. రోడ్లు బలంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి. కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు వస్తాయి. అందుకే మేము రోడ్లు & భవనాల రంగంలో భారీగా పనులు చేపట్టాం. ప్రస్తుతం దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయి. హైబ్రిడ్ అన్యుటీ



మోడల్(హ్యామ్)ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్, నేషనల్ హైవేల విస్తరణ, స్టేట్ హైవేలు, ఫ్లైఓవర్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు - ప్రతి ప్రాంతంలో పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్ తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్. ఇది హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదు, చుట్టుపక్కల జిల్లాల్లో కొత్త అభివృద్ధి మార్గాలను తెరుస్తుంది. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుంది' అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి
7730032999
flashindiadaily@gmail.com

# మార్చి మొదటి వారంలో తుది తీర్పు?

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ ఉత్కంఠ రేపుతోంది. ఇవాళ స్పీకర్ విచారణకు స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. కడియం శ్రీహరి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆయన ఎమ్మెల్యే పదవిపై వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అనర్హత పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఇవాళ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట కడియం శ్రీహరి విచారణకు హాజరయ్యారు. గత విచారణ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే తరపు అడ్వకేట్లను కడియం శ్రీహరి తరపు అడ్వకేట్లు క్రాస్ ఎగ్జాజ్ చేశారు. ఇవాళ కడియం శ్రీహరి తరపు అడ్వకేట్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యే తరపు అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామ్ చేయబోతున్నారు.

**మార్చి మొదటి వారంలో జడ్జిమెంట్!**

పార్టీ ఫిరాయింపులపై మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ కు ఫిర్యాదు రాగా ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలకు సంబంధించిన పిటిషన్లపై తీర్పు వెలువడింది. ఇక దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లపై మాత్రమే విచారణ పెండింగ్ లో ఉంది. ఈ క్రమంలో నిన్నటి విచారణకు దానం నాగేందర్ గౌర్హాజరు అయ్యారు. దీంతో ఆయనకు సంబంధించిన పిటిషన్ పై తదుపరి విచారణ మార్చి2కు స్పీకర్ వాయిదా వేశారు. ఇక ఇవాళ కడియం శ్రీహరి విచారణపై ఇవాళ విచారణ పూర్తయితే మార్చి మొదటి వారంలో దానం నాగేందర్ పై దాఖలైన పిటిషన్ పై విచారణ పూర్తి చేసి వీరిద్దరికి సంబంధించిన పిటిషన్లపై తీర్పు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఈడీ కేసు కూడా కొట్టేస్తారా?




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** లిక్కర్ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్కు పెద్ద ఎదురుదెబ్బ తగిలే పరిస్థితి ఏర్పడింది. ముందస్తు ముందస్తు నేరానికి నేరానికి న సంబంధించిన సీబీఐ కేసును ప్రత్యేక కోర్టు కొట్టి వేయడంతో, దాని ఆధారంగా నమోదు చేసిన ఈడీ కేసు కూడా నిలబడదని న్యా యనిపుణులు చెబుతున్నారు. ఈ పరిణామంతో -మాజీ ఎమ్మెల్సీ కవిత సహా ఇతర నిందితులకు భారీ ఊరట లభించే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయంలో సుప్రీంకోర్టు 2022లో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును న్యాయవర్గాలు ఉదహరిస్తు న్నాయి. విజయ్ మదన్ లాల్ చౌదరి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ముందస్తు నేరంలో నిందితులు నిర్దోషులు గా తేలినా. లేదా ఆ కేసు కొట్టివేయబడినా. దాని ఆధారంగా మనీలాండరింగ్ ఆరోప ణలు వర్తించవని సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొంది. నిన్న ఇచ్చిన తీర్పులోనూ సు ప్రీంకోర్టు రూలింగ్ను ప్రస్తావించిన న్యా యమూర్తి, పునాది కూలిపోయినప్పుడు దానిపై ఉన్న నిర్మాణం కూడా తప్పనిసరిగా కూలిపోతుందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక కోర్టు తీర్పుతో ఈడీ కేసు మనుగడ సాగించడం కష్టమేనని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఢిల్లీ లిక్కర్ కేసులో సీబీఐ నమోదు చేసిన కేసు ఆధారంగానే ఈడీ మనీలాండరింగ్ కేసును నమోదు చేసి.. కవిత సహా సుమారు. 40 మందిని నిందితులుగా చేర్చింది. అయితే 2022 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సీబీఐ కేసును కొట్టివేస్తే దాని ఆధారంగా ఉన్న ఈడీ కేసు కూడా కొనసాగదని స్పష్టం అవుతోంది.ప్రత్యేక కోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ ఇప్పటికే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు స్టే ఇస్తేనే ఈడీ కేసు కొనసాగేందుకు అవకాశం ఉంటుందని, స్టే లేకపోతే ఈడీ కేసు కొనసాగడం సాధ్యం కాదని న్యాయవర్గాలు చెబుతున్నాయి. అదే సమయం లోమనీ లాండరింగ్ జరిగినట్లు ఆధారాలు ఉన్నాయ ని. ఆ కోణంలో విడిగా దర్యాప్తు చేసేందుకు అనుమతి కోరే అంశాన్ని ఈడీ పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# కూల్చడమే మీ ప్రభుత్వ పాలసీనా..?



**రంగారెడ్డి,ఫ్లాష్ ఇండియా :** కోకాపేట్ నియోపోలిస్ లోని విశాఖ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని ఖాళీ చేయించేందుకు రెవెన్యూ అధికారులు, పోలీసులు చేరుకున్నారు. దీంతో ఆలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సంఘటనపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(శనివారం) ఉదయమే మాజీ మంత్రి ఆలయం వద్దకు చేరుకున్నారు. పీఠం నిర్వాహకులను భయాందోళనలకు గురిచేస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కూల్చడం తప్ప మరో పని లేదని ఆయన మండిపడ్డారు. ఖమ్మంలో పేదల ఇండ్లు కూల్చారని.. ఇప్పుడు హైదరాబాద్ లో శారదా పీఠం కూలుస్తున్నారని ఫైర్ అయ్యారు. మైనింగ్ కోసం సీఎం మేనల్లుడికి భూములు కేటాయించారని, సీఎం అల్లుడికి ఇవ్వడానికి 17 ఎకరాలు దొరికాయని ఆయన అన్నారు. శారదా పీఠానికి కేటాయించిన రెండు ఎకరాలు ఎందుకు లాక్కుంటున్నారని ప్రశ్నించారు. రాత్రి 11 గంటలకు పోలీసులు, ఎమ్మార్వో వచ్చారని.. తాను ఉదయం 8 గంటలకే స్థలానికి చేరుకున్నానని హరీశ్ రావు చెప్పారు. తాను వచ్చేసరికి పోలీసులు, ఎమ్మార్వో, ఆర్ఐ వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు.కేసీఆర్ హయాంలో మఠానికి భూములు కేటాయించారనే కక్షతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. సీఎంకు దేవుడు మీద నమ్మకం లేకపోవచ్చని.. మంత్రి శ్రీధర్ బాబు అయినా చెప్పాలి కదా అని ప్రశ్నించారు. ఇక్కడ పూజలు చేయొద్దని పోలీసులు ఎలా ఆపుతారు అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ మరియు జనరల్ కౌన్సిల్ మీటింగ్ 2025–26 కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమని, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్స్ కు పిలుపునిచ్చారు.

**రోడ్లు బలంగా ఉంటేనే పెట్టుబడులు..**

'ప్రభుత్వాలు ప్రణాళికలు వేస్తాయి. బడ్జెట్లు కేటాయిస్తాయి. ప్రాజెక్టులు ప్రకటిస్తాయి. కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మీరు. మీరు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయి. మీరు నిర్మించే వంతెనలు దూరాలను తగ్గిస్తాయి. మీరు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయి. అందుకే నిర్మాణ రంగం అంటే నాకు కేవలం కాంట్రాక్ట్ కాదు - అది రాష్ట్ర నిర్మాణం. అభివృద్ధికి ప్రధాన పునాది మౌలిక వసతులే. రోడ్లు బలంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి. కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు వస్తాయి. అందుకే మేము రోడ్లు & భవనాల రంగంలో భారీగా పనులు చేపట్టాం. ప్రస్తుతం దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయి.

హైబ్రిడ్ అన్యుటీ మోడల్(హ్యామ్)ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్, నేషనల్ హైవేల విస్తరణ, స్టేట్ హైవేలు, ఫ్లైఓవర్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు - ప్రతి ప్రాంతంలో పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్ తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్. ఇది హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదు, చుట్టుపక్కల జిల్లాల్లో కొత్త అభివృద్ధి మార్గాలను తెరుస్తుంది. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుంది' అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదా




**వరంగల్,ఫ్లాష్ ఇండియా :** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గుర్తుకు రాలేదా అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు. హన్మకొండలో ఆయన మీడియాతో శనివారం మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పొన్నాల లక్ష్మయ్య మంత్రిగా ఉన్నప్పుడు 20 కోట్ల రూపాయలు మంజూరు చేసి 54 ఎకరాల స్థలాన్ని కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం తీసుకున్నారన్నారు. సీనియర్ శాసన సభ్యునిగా ఉన్న హరీశ్ రావు దుష్ప్రచారాలు చేయడం సబబు కాదన్నారు. వరంగల్ ప్రజలను ఇంక ఎన్ని సార్లు మోసం చేస్తారన్నారు. పర్యటనలో పేరుతో 10 ఏళ్ళు పబ్బం గడించింది మీరే కదా అన్నారు.పదిహేను ఏళ్ళు ఇక్కడ ఎమ్మెల్యే ఉన్న మాజీలు అందరూ కాజీపేటకు చేసింది ఎంటో చెప్పాలన్నారు. పేదల ప్రజల పాలిట శాపంగా తెచ్చిన ఎన్నో పనులకు కేంద్రంతో కలిసి నడించింది మీరే కదా అన్నారు. నోట్ల రద్దు,జిఎస్టీ పన్ను,వ్యవసాయ చట్టాలకు దేశంలో మొదటగా అసెంబ్లీలో తీర్మానాలు చేసింది మీరే కదా అని అన్నారు. విభజనకు చట్టంలో సోనియా గాంధీ పొందు పరిచిన హామీలను ఎందుకు అమలు చేయలేదన్నారు. కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు కర్మాగారం,ట్రైబల్ యూనివర్సిటీ లను 10 ఏళ్లలో ఒక్కరోజైనా కేంద్రంతో మాట్లాడారా అని ప్రశ్నించారు. కాజీపేటకు 30 పడకల దవాఖానా ఆవశ్యకత ఉన్నప్పటికీ కనీసం ప్రయత్నాలు చేయని దద్దమ్మలు మీరు అన్నారు. కాజీపేట రైల్వే ఉద్యోగులకు స్థానికత క్రమంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానికంగా మేము,అన్ని వర్గాల వారు డిమాండ్ చేస్తున్నామన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మా హయాంలో కాజీపేటకు బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలాన్ని ఏర్పాటు చేస్తూ,మధ్యలో ఆగిన కాజీపేట ఆర్వోబి పూర్తి చేయడం,నగరని మాస్టర్ ప్లాన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,విమానాశ్రయం నిర్మాణం వంటి పనులను చేపట్టడం జరిగిందన్నారు.

# టీచర్ల జీతాలపై రాజకీయ జగడం..

## ఆకునూరి మురళి కమిషన్ పై భగ్గుమన్న ప్రతిపక్షాలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో విద్యాకమిషన్ సిఫార్సులపై రచ్చ మొదలైంది. రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నాయని, వీటిని సమీక్షించి హేతుబద్ధీకరించాలంటూ కమిషన్ చేసిన సిఫార్సులపై ప్రతిపక్షాలు, ఉపాధ్యాయ సంఘాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టీచర్లకు జీతాలు కాదు.. లీడర్లకు కమిషన్లు కట్ చేయాలి అని ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతుండగా, కమిషన్ నివేదికపై బీఆర్ఎస్, బీజేపీలు భగ్గుమంటున్నాయి. ఉపాధ్యాయుల జోలికి వస్తే గుణపాఠం తప్పదని ప్రతిపక్షాలు హెచ్చరించడంతో, రాష్ట్ర రాజకీయాల్లో వేతనాల చర్చ రచ్చగా మారింది.

**నివేదికను మూసీలో పారేయండి:**

ఉపాధ్యాయుల వేతనాలపై విద్యా కమిషన్ చేసిన సిఫార్సులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కమిషన్ ఇచ్చిన రిపోర్టును తీసుకెళ్లి మూసీలో పారేయాలి, లేదంటే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఉపాధ్యాయుల పట్ల సమాజంలో తప్పుడు అభిప్రాయాలు రేకెత్తించేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. శనివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. ఈ రిపోర్టు ఇచ్చిన వ్యక్తులకు నైతికత, అవగాహన లేవు. ఇది ఏసీ రూమ్ లో కూర్చుని రాసి ఇచ్చిన నివేదిక అని విమర్శించారు. ఈ విషయంలో ఉపాధ్యాయ వర్గం అంతా జాగృతం కావాలని పిలుపునిచ్చారు. డీఏ, పీఆర్సీ, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఇవ్వాలని, విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలంటూ నివేదిక ఇవ్వాల్సిన కమిషన్.. అందుకు భిన్నంగా రిపోర్టు ఇచ్చిందని ఆరోపించారు. కమిషన్ చైర్మన్ కు క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియవని, ఎవరితోనూ మాట్లాడకుండా తప్పుడు నివేదిక ఇచ్చారని దుయ్యబట్టారు. సీఎం ఆదేశం మేరకే ఆకునూరి మురళి ఈ తప్పుడు నివేదిక ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**స్వీపర్ జీతమే లక్షల్లో ఉంటే, టీచర్ల జీతం ఉండొద్దా?:**

ఆకునూరి మురళి కమిషన్ నివేదికపై పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలోని ఓ శాఖలో సీనియర్ స్వీపర్ నెల జీతం రూ. 2 లక్షలు ఉందని స్వయంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు చెబుతుంటే, ఐఏఎస్ కు సమానంగా వివిధ దశలను దాటుకుని వచ్చిన టీచర్లకు ఎందుకు జీతాలు మెరుగ్గా ఉండకూడదు? అని ప్రశ్నిస్తున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి స్పందిస్తూ ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థను బాగుచేసేందుకు సిఫార్సులు ఇవ్వమని ప్రభుత్వం కోరితే, కమిషన్ మాత్రం జీతాల గురించి మాట్లాడుతోంది అని విమర్శించారు.

**విద్యాకమిషన్‌లో విద్యావేత్తలేరి?:**

విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించేలా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ లో అసలు విద్యావేత్తలు ఉన్నారా? అని ప్రశ్నించారు. స్కూల్, కాలేజీ, యూనివర్సిటీ స్థాయిలో కనీసం పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఒక్కరినైనా కమిటీలో చూపిస్తారా అని నిలదీశారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్. పైగా ఆయనొక ఇంజినీర్. ఆఫీసులు నడపడం వేరు, చదువులు చెప్పడం వేరు అని విమర్శించారు.

**ప్రభుత్వం ఏం చేయబోతోంది?:**

డీఏ, పీఆర్సీ, రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాల విషయంలో ఇప్పటికే ప్రభుత్వంపై విమర్శలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో విద్యాకమిషన్ ఉపాధ్యాయుల జీతాల అంశాన్ని ప్రస్తావించడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే పార్టీలు తమ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్న వేళ టీచర్ల జీతాల వ్యవహారం రాష్ట్ర రాజకీయాన్ని ఎటువైపు తీసుకువెళ్లబోతోంది? ఈ విషయంలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రభుత్వం ఎలా చెక్ పెడుతుంది? విద్యా కమిషన్ సిఫార్సులపై ఎలా ముందుకు వెళ్లబోతోంది? అనేది ఉత్కంఠగా మారింది.

# విద్యాకమిషన్లో అర్బన్ నక్సల్స్

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** అర్బన్ నక్సల్స్ తో వేసిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ... కమిషన్ టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గు చేటని అన్నారు. విద్యాకమిషన్ లో విద్యావేత్తలే లేరని, అర్బన్ నక్సల్స్ ఆధ్వర్యంలో వేసిన ఆ కమిషన్ కు విలువ ఎక్కడిదని ప్రశ్నించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా? అని అన్నారు. పాస్ మార్కులను 35 నుండి 45కు పెంచడం దుర్మార్గమైన చర్య అని చెప్పారు. దీంతో పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదముందన్నారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా. రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ఆరో పించారు.

**టీచర్లకు అండగా బీజేపీ**

విద్యా కమిషన్ టీచర్లను అవమానించిందని, వారి జీతాలు తగ్గించాలని సూచించడం సిగ్గుచేటని బండి సంజయ్ అన్నారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది? అని ప్రశ్నించారు. టీచర్లకు డీఏలు పెంచలేదు. పీఆర్సీ ఇవ్వలేదని విమర్శించారు. విద్యార్థుల సమస్యలు ఎలా మెరుగుపరచడానికి నివేదిక ఇవ్వాల్సిన కమిషన్ విరుద్ధంగా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ కు క్షేత్ర స్థాయిలో సమస్యలు ఎలా తెలుస్తాయని ఆకుసూరి మురళిని ఉద్దేశించి అన్నారు. జీతాలు తగ్గించాలని ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. వాళ్ల జీతాలు తగ్గిస్తే విద్యావ్యవస్థ బాగుపడుతుందా...?

అన్నారు. ఇది పేద విద్యార్థులు చదువుకోకుండా చేసే కుట్ర అని అన్నారు. హెడ్మాస్టర్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ చేస్తే అనుభవం ఉన్న వారి కంటే బాగా ఉంటుందా? అని అన్నారు.

**రేవంత్ ద్వంద్వ వైఖరి**

తెలంగాణ సమాజం మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ను వ్యతిరేకిస్తోందని బండి సంజయ్ అన్నారు. ఈ ఒక్క సారి రైతు భరోసా వేసి ఇక భవిష్యత్తులో వేయకూడదని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకున్నార. ని సంచలన ఆరోపణ చేశారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల ముందే రైతు భరోసా వేస్తారని చెప్పిన సంజయ్.. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు.

**ఎవరైనా పార్టీ పెట్టొచ్చు**

అంబేద్కర్ రాజ్యాంగానికి అనుగుణంగా ఎవరైనా పార్టీ పెట్టొచ్చని బండి సంజయ్ అన్నారు. మావోయిస్టుల విషయంలో రేవంత్ రెడ్డి ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని చెప్పారు. ఇండ్లు కూల్చివేతలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు రావడం ఖాయమని చెప్పారు.

## విద్యపై రాజకీయాలు వద్దు



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** విద్యపై రాజకీయాలు చేయొద్దని మాజీ మంత్రి హరీశ్ రావుకు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి హితవు పలికారు. ఇవాళ ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. పదేండ్ల పాలనలో ప్రభుత్వ విద్యను భ్రష్టుపట్టించిన మీకు విద్యపై మాట్లాడే నైతిక హక్కు లే దన్నారు. హరీశ్ రావు.. కమిషన్ రిపోర్ట్ మీరు మొదటి పేజీ కూడా చదవలేదని, అందుకే అందులోని అంశాలపై కాకుండా కమిటీ సభ్యుల విద్యార్హతలపై ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని విమర్శించారు. అడిగితే కమిషన్ సభ్యుల సీవీలు ఇవ్వడానికి సిద్ధమని, తమ ఆఫీస్ టీంలోనే బోధనా అనుభవం ఉన్న ఆరు మంది పీహెచ్ లు, ఎన్ఐటీ, ఇర్మా, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ పబ్లిక్ పాలసీ నేపథ్యంతో సభ్యులు ఉన్నారని తెలిపారు. పర్కింగ్ గ్రూపుల ద్వారా 22 మంది ప్రొఫెసర్లు నేరుగా పనిచేశారని, కమిషన్ రిపోర్ట్ ఒక్క వ్యక్తి రాసింది కాదని, పాలసీ రీసెర్చ్ ఎలా జరుగుతుందో తెలియదా అని ప్రశ్నించారు. మీ విమర్శలు 'ఆడలేక మద్దెల ఓడన్నట్టు' ఉన్నా యని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్‌లో గ్రూప్ తగాదాలు..



**ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సీరియస్ అయ్యారు. ఇక పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే మల్లికార్జున ఖర్గే నేను కలిసి మిమ్మల్ని సెట్ రైట్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇకనైనా టీమ్ గా పని చేయాలని లేదంటే మిమ్మల్ని రిజర్వ్ లో ఉంచుతానని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శనివారం పంజాబ్ లోని బర్నాలా జరిగిన బహిరంగ సభలో సొంత పార్టీ నేతలపై రాహుల్ గాంధీ చేసిన సీరియస్ కామెంట్స్ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి.

**పార్టీ కంటే ఎవరు పెద్ద కాదు:**

ఈ మీటింగ్ లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి కూడా ఒక సందేశం పంపాలనుకుంటున్నాను.. నేతలు తమ మధ్య నెలకొన్న విభేదాలు పక్కన పెట్టండి. పార్టీ కంటే ఏ నాయకుడు గొప్ప కాదు. టీమ్ వర్క్ ఉంటేనే పని జరుగుతుంది. ఒక ప్లేయర్ బాగా ఆడితేనే మ్యాచ్ గెలవలేము. మన దగ్గర పూర్తి టీ మ్ ఉంది. అందరూ సమిష్టిగా ఉండండి. లేదా మిమ్మల్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. అది మీరు ఎంత పెద్ద వారైనా సరే. మా నిజమైన బలం పార్టీ కార్యకర్తలే అంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. అయితే వచ్చే ఏడాది పంజాబ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం అక్కడి నేతల మధ్య విభేదాలు రోజు రోజుకు తీవ్రం అవుతున్నాయి. అలాగే త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. మరో వైపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి కాంగ్రెస్ నేతృత్వం వహించడం రాహుల్ గాంధీ నేతృత్వంపై చర్చ జరుగుతోంది. ఇటువంటి తరుణంలో సొంత పార్టీ నేతలపై చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

**పార్టీలో బీజేపీ కోవర్టులు:**

దాదాపు ఏడాది క్రితం గుజరాత్ లో కాంగ్రెస్ కార్యకర్తల భేటీలో సొంత నేతలపై రాహుల్ గాంధీ ఇదే తరహాలో విరుచుకుపడ్డారు. కొందరు కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీమ్ గా పని చేస్తున్నారని అలాంటి వారిని సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ లో నేతలకు కొదువలేదని, బీజేపీకి అనుకూలంగా పని చేస్తున్న వారిని పార్టీ నుంచి బయటకు పంపిస్తామన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో మరోసారి సొంత పార్టీ నేతలపై సీరియస్ కామెంట్స్ చేయడం హస్తం పార్టీలో చర్చనీయాశంగా మారింది.

## సంపాదకీయం

# అమెరికాతో అనుక్షణ అనిశ్చితి!

సమస్త దేశాలపై తాను విధించిన సుంకాలను కొట్టివేస్తూ అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహాన్ని దెబ్బతీసింది. ప్రపంచం హర్షిస్తున్న ఆ తీర్పు పట్ల ట్రంప్ మహాశయుడు మూర్చ రోగిలా ప్రతిస్పందించారు! అంతర్జాతీయ అత్యవసర పరిస్థితి ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) కింద ఏప్రిల్ 2, 2025న అమెరికా అధ్యక్షుడు సమస్త దేశాలపై 'ప్రతీకార' సుంకాలు విధించిన విషయం విదితమే.సుప్రీంకోర్టు తీర్పును ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. సుంకాలను వ్యతిరేకించిన సర్వోన్నత న్యాయ మూర్తులను ఆయన నానా దుర్భాషలాడారు (గౌరవనీయ న్యాయమూర్తులను విమర్శించడంలో ట్రంప్ ఉపయోగించిన పరుష పదజాలం మన దేశంలో అయితే కోర్టు ధిక్కారం కిందకు వచ్చి ఉండేది). అమెరికా సర్వోన్నత న్యాయమూర్తులు తమ రాజ్యాంగ స్ఫూర్తికి దృఢంగా కట్టుబడి ఉన్నారు. ఇందుకు వారు అభినందనీయులు.గౌరవనీయ న్యాయమూర్తులను దూషించడంతోనే ట్రంప్ ఆగిపోలేదు. ఆ తీర్పు వెలువడిన తరువాత ఇతరేతర చట్టాలను ఉపయోగించుకుని అవే సుంకాలను సమస్త దేశాలపై ట్రంప్ మళ్లీ విధించారు. అవి: వాణిజ్య చట్టం, 1974లోని సెక్షన్ 122; వాణిజ్య విస్తరణ చట్టం, 1962లోని సెక్షన్ 232; వాణిజ్య చట్టం, 1974లోని సెక్షన్ 301 (ఈ చట్ట నిబంధన కింద పలు దేశాల ఎగుమతులపై దర్యాప్తునకు ఆదేశిస్తానని ట్రంప్ హెచ్చరించారు); స్మూట్ –హాలే టారిఫ్ చట్టం, 1930లోని సెక్షన్ 338.సరే, అమెరికా సుప్రీంకోర్టు తీర్పు అనంతరం భారత్ పరిస్థితి ఏమిటి? అమెరికాకు మన ఎగుమతులు దాదాపు అన్నిటిపైన 15శాతం సుంకం వసూలు చేస్తారు (ఫిబ్రవరి 2, 2026న ప్రకటించిన సుంకం రేటు 18 శాతం). వాణిజ్య విస్తరణ చట్టంలోని సెక్షన్ కింద ఉక్కు, అల్యూమినియం, సెమీ కండక్టర్లు, కొన్ని ఆటో విడిభాగాలపై 50శాతం సుంకం అమల్లో ఉంది. ఈ సుంకాలన్నీ హెచ్చు స్థాయిలో ఉన్నాయి. ఇవన్నీ మన ఎగుమతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి, సందేహం లేదు. సుప్రీంకోర్టు తీర్పు అనంతర పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్టు భారత ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఉభయ దేశాలపై ఆ తీర్పు తక్షణ ప్రభావమేమిటో ఒక పరిణామం చెప్పకనే చెప్పింది: అమెరికా–భారత్ మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి తుదిరూపునిచ్చి సంతకాలు చేసేందుకు అవసరమైన చర్చలను వాయిదా వేయాలని ఇరుపక్షాలూ అంగీకరించాయి. అయితే ఆ చర్చలు ఎప్పుడు జరిగేది ఏ దేశమూ నిర్దిష్ట తేదీని పేర్కొననే లేదు!ఇదిలావుండగా సుంకాల పరిణామాలపై అమెరికా కాంగ్రెస్ నుంచి పలు వాదనలు వినవస్తున్నాయి. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఐఈఈపీఏ సుంకాలను కొట్టివేసేంత వరకు, కార్యనిర్వాహక వర్గం, అంటే అధ్యక్షుడు ట్రంప్ పాలనా యంత్రాంగం పన్ను విధింపు అధికారాలను స్వాయత్తం చేసుకోవడంపై అమెరికా కాంగ్రెస్ నిస్సహాయంగా ఉండిపోయింది. తీర్పు వెలువడిన తరువాత కూడా ఏమీ చేయలేని పరిస్థితిలోనే కాంగ్రెస్ ఉన్నది. సుంకాల విధింపునకు తనకు అధికారాలు ఇవ్వాలని కాంగ్రెస్ ను ట్రంప్ అభ్యర్థించే అవకాశం లేదు. సుంకాల విధింపు విషయంలో కాంగ్రెస్ ఇప్పటికే తనకు అధికారాల నిచ్చిందని ఆయన విశ్వసిస్తున్నారు. ట్రంప్ సుంకాల భారాన్ని తప్పించుకునేందుకు ఇటీవలే అమెరికా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న దేశాలు కూడా నిస్సహాయంగా ఉన్నాయి. ఫిబ్రవరి 2న ఒక సంయుక్త ప్రకటనపై సంతకం చేసిన భారత్ సంగతి మరి చెప్పనవసరం లేదు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న ఏ దేశ ప్రతినిధి కూడా తనను కలిసి తాము వాణిజ్య ఒడంబడిక నుంచి వైదొలగనున్నట్టు చెప్పలేదని అమెరికా వాణిజ్యమంత్రి జమియెసన్ గ్రీర్ చెప్పారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న దేశాలు 'మంచి బాలురు' అని వారు 'మంచి బాలురు'గానే ఉండిపోవాలని ఆయన పరోక్షంగా సూచిస్తున్నారు. ట్రంప్ అయితే సూటిగా హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం నుంచి వైదొలిగిన దేశాలపై చాలా కఠినమైన భారీ సుంకాలు విధిస్తామని ఆయన ఇప్పటికే రెండుసార్లు హెచ్చరించారు. మంచి బాలురు మంచి బాలురుగా ఉండకుండా ఎదురుతిరిగితే అందుకు తగిన శిక్ష నెదుర్కోవలసి ఉంటుందనేది ట్రంప్ హెచ్చరికలలో అంతర్ గర్భితంగా ఉన్న బెదిరింపు. ట్రంప్ మాటలను తేలిగ్గా తీసుకోవడానికి వీలులేదు. ఈ పెద్దమనిషి చపలచిత్తుడు. పైగా పక్షపాత వైఖరులతో వ్యవహరించే వ్యక్తి. సుంకాలను కేవలం పన్నులుగా కాకుండా ఆయుధాలుగా ఆయన పరిగణిస్తున్నారు.ప్రపంచ దేశాలన్నీ ఏకమై అమెరికాకు వ్యతిరేకంగా నిలబడాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా పిలుపునిచ్చారు. అర్థవంతమైన, అవశ్యం పాటించవలసిన పిలుపు అది. బహుశా చైనా మినహా, మరే దేశమూ అమెరికాను ఒంటరిగా ధిక్కరించగల స్థితిలో లేదు. అసమానతలు అనంతంగా ఉన్న ప్రపంచమిది. అత్యంత శక్తిమంతమైన దేశాధ్యక్షుడు నియమరహితంగా ఎవరూ ఊహించలేని రీతుల్లో వ్యవహరిస్తున్నారు. అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలకు భారత్ తలొగ్గింది. జపాన్ , దక్షిణ కొరియా లాంటి అభివృద్ధి చెందిన దేశాలకూ ఈ పరిస్థితి తప్పలేదు. అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో ప్రజాదరణను కోల్పోతున్నారు. ఆయన పాలన ప్రశస్తంగా ఉందని అంగీకరిస్తున్ వారు అంతకంతకూ తగ్గిపోతున్నారని పలు సర్వేలు ధ్రువీకరిస్తున్నాయి. ఉద్యోగాలు దుర్లభమైపోతున్నాయి. ధరలు భరించలేని రీతిలో పెరిగిపోతున్నాయి. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతోంది. ట్రంప్ అనుసరిస్తున్న వలసల వ్యతిరేక విధానానికి ప్రజామోదం ఉన్నది. అయితే దానిని అమలుపరుస్తున్న తీరుతెన్నులు మానవ హక్కులు, బాలల హక్కులు, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని హరించివేస్తున్నాయి.అమెరికా అంతర్గత వ్యవహారాలలో పరిణామాలు ట్రంప్ పలుకుబడిని దెబ్బతీశాయి. ఆయన రాజకీయ ప్రాబల్యాన్ని బలహీనపరిచాయి. నవంబర్ 2026లో జరగనున్న ఎన్నికలలో ఆయనకు పరాజయాలు అనివార్యమనే అభిప్రాయం గట్టిగా వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ దిగువ సభ లేదా ఉభయ సభలపై రిపబ్లికన్లు నియంత్రణ కోల్పోయే అవకాశమున్నది. అదే జరిగితే ట్రంప్ పదవీ కాలంలో మిగిలిన రెండు సంవత్సరాలలోనూ ఆయన పాలన అప్రయోజనకరమవుతుంది. అయితే ట్రంప్ ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థలను గౌరవిస్తూ మళ్లీ నియమ ఆధారిత వాణిజ్య పద్ధతులను అనుసరించవచ్చు. అప్పటి వరకు భారత్ కు సానకూల ప్రత్యామ్నాయాలు ఏవీ లేవు. శీఘ్రగతిన మారిపోతుండే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు సదా సంసిద్ధమై ఉండడమే తరుణోపాయం.




# లిక్కర్ స్కామ్ క్లీన్ చిట్

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పు దేశ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఏళ్ల తరబడి విచారణ, కీలక నేతల అరెస్టులు, నెలల తరబడి జైలు శిక్షల తర్వాత "క్లీన్ చిట్" రావడం అనేది జాతీయ దర్యాప్తు సంస్థల విశ్వసనీయతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. అంతేకాదు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తమ రాజకీయ వ్యూహాలకు, ఎత్తుగడలకు దర్యాప్తు సంస్థలను పావులాగా వాడుకుంటున్నాయనే ఆరోపణలకు బలం చేకూరుతోంది. ఈకేసులో నిందితులకు జగరాల్సిన నష్టం జరిగినప్పటికీ, విక్టిమ్ కార్డుతో ప్రజల్లోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అలాగే దర్యాప్తు సంస్థల మీద, అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతల మీద పరువు నష్టం దావాలు వేస్తారని అంచనా వేస్తున్నారు.

**సీబీఐ, ఈడీల వైఫల్యం**

ఈ కేసులో మొదటి నుంచి ప్రధానంగా వినిపించిన ఆరోపణ "రూ. 100 కోట్ల ముడుపులు". అయితే, ఇంత భారీ మొత్తంలో నగదు ఒక చోట నుండి మరొక చోటుకు ఎలా పంపించారు అనే "మనీ ట్రైల్" ను నిరూపించడంలో దర్యాప్తు సంస్థలు పూర్తిగా విఫలమయ్యాయి. సీబీఐ, ఈడీలు సమర్పించిన చార్జిషీట్లు ఎక్కువగా అప్రూవర్లుగా మారిన నిందితుల వాంగ్మూలాలపైనే ఆధారపడ్డాయి. న్యాయశాస్త్రం ప్రకారం.. ఒక నిందితుడు తన శిక్ష తగ్గించుకోవడానికి ఇచ్చే సాక్ష్యం అత్యంత బలహీనమైనది. దానిని బలపరిచే భౌతిక ఆధారాలు, అంటే రికవరీ అయిన నగదు, బ్యాంక్ లావాదేవీల పత్రాలు, ఇతరుల ధృవీకరణ ఉంటేనే ఆ సాక్ష్యానికి బలం ఉంటుంది. ఈకేసులో అలాంటి బలమైన ఆధారాలు ఏవీ లేకపోవడంతో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సహజంగానే "బెనిఫిట్ ఆఫ్ డౌట్" కింద నిందితులను నిర్దోషులుగా పరిగణిస్తుంది. నిందితులు సుమారు 170 ఫోన్లను ధ్వంసం చేశారని దర్యాప్తు సంస్థలు మరో ఆరోపణ చేసినప్పటికీ.. ఆ ధ్వంసం వెనుక ఉన్న ఉద్దేశం నేరపూరితమైనదని గాని ఆ ఫోన్లలోని సమాచారం నేరానికి సంబంధించిందని నిరూపించే శాస్త్రీయ ఆధారాలను దర్యాప్తు సంస్థలు కోర్టు ముందు ఉంచలేకపోయాయి. ఇదే ఈ కేసు పూర్తిగా నీరుగారిపోయేలా చేసిన కీలక అంశం.

**రాజకీయ ఎత్తుగడలు.. గెలుపు ఓటముల లెక్కలు**

ఈ కేసు విచారణ సాగిన తీరును గమనిస్తే, దీని వెనుక ఒక పకడ్బందీ రాజకీయ వ్యూహం ఉందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఢిల్లీ, తెలంగాణ రాజకీయాల్లో ఈ కేసు పెను మార్పులకు కారణమైంది. ఈ కేసు ఫలితంగా రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది అనేది సత్యం.

**ప్రత్యామ్నాయ శక్తులను దెబ్బతీయడం :** ఢిల్లీలో బీజేపీకి గట్టి పోటీ ఇస్తున్న 'ఆమ్ ఆద్మీ పార్టీ' ఇమేజ్ ను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా ఈ కేసు నడిచిందని ముందునుంచి ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్న ఎవరికైనా అర్థం అవుతుంది. "అవినీతి వ్యతిరేక పార్టీ" అని చెప్పుకునే ఆప్ నేతలే అవినీతికి పాల్పడ్డారని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ కేసు సక్సెస్ అయింది. దీనివల్ల ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ భారీగా నష్టపోయింది. అవినీతి నిర్మూలన నినాదంతో అధికారంలోకి వచ్చి జాతీయ పార్టీగా ఎదుగుతున్న క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఇమేజ్ ను ఈ కేసు తీవ్రంగా దెబ్బతీసింది. పార్టీ అగ్రనేతలు జైలుకు వెళ్లడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు నైతిక స్థైర్యాన్ని కోల్పోవడమే కాకుండా, ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం సడలింది. ఇది ఎన్నికల్లో ఆప్ ఓటమికి ప్రధాన కారణమైంది.

**తెలంగాణలో రాజకీయ మార్పు:** తెలంగాణలో బీఆర్ఎస్ గ్రాఫ్ ను తగ్గించడానికి కవిత అరెస్టు ఒక సాధనంగా మారింది. సెంటిమెంట్ తగ్గిస్తూ "అవినీతి" అంశాన్ని హైలైట్ చేయడం ద్వారా కాంగ్రెస్, బీజేపీ లబ్ధి పొందాయనడంలో అతిశయోక్తి లేదు. "బీఆర్ఎస్ నేతలు అవినీతిలో కూరుకుపోయారు" అనే ప్రచారాన్ని ఇంటింటికీ తీసుకెళ్లడంలో ఈ కేసు ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేసింది. ఫలితంగా ఓటర్లు మార్పు వైపు మొగ్గు చూపడానికి కారణం అయింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా ప్రజల్లో బలంగా ఉన్న సెంటిమెంటును పూర్తిగా తుడిచేయడానికి ప్రత్యర్థి పార్టీలు ఈ కేసును సమర్థవంతంగా వాడుకున్నాయి.

**బ్రాండ్ ఇమేజ్ డ్యామేజ్:** ఏళ్ల తరబడి విచారణ సాగడం వల్ల, చివరకు కోర్టు నిర్దోషులని తేల్చినా, అప్పటికే జరగాల్సిన రాజకీయ నష్టం జరిగిపోయింది. "జైలుకు వెళ్లారు అంటే ఏదో తప్పు చేసే ఉంటారు" అనే భావనను ఓటర్లలో నాటడమే అసలు వ్యూహంగా కనిపిస్తోంది. ప్రస్తుతం క్లీన్ చిట్ లభించినప్పటికీ.. ఒక రాజకీయ నేత నెలల తరబడి జైల్లో ఉండటం వల్ల, ప్రజల మనస్సుల్లో ఆ నేతపై ఒక విధమైన సందేహం నాటుకుపోతుంది. కోర్టు నిర్దోషిగా తేల్చినా, రాజకీయ ప్రత్యర్థులు "సాంకేతిక కారణాల వల్ల తప్పించుకున్నారు" అనే వాదనను కొనసాగిస్తారు. అయితే, ఈ తీర్పు ఆప్, బీఆర్ఎస్ పార్టీలకు ఒక కొత్త ఊపిరిని ఇచ్చే అవకాశం ఉంది. "మేము నిప్పులాంటి వాళ్లమని కోర్టు నిరూపించింది, మమ్మల్ని కావాలనే ఇబ్బంది పెట్టారు" అని వారు ప్రజల్లోకి వెళ్లి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తారు.

**దర్యాప్తు సంస్థల విశ్వసనీయతపై మచ్చ**

ఈ తీర్పు జాతీయ దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీల స్వయంప్రతిపత్తిపై పెద్ద చర్చకు దారితీసింది. ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రుల స్థాయి వ్యక్తులను అరెస్టు చేయడం, నెలల తరబడి జైల్లో ఉంచడం అనేది రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని విమర్శలు వస్తున్నాయి. కేవలం రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికే అధికార పార్టీ నేతలు ఈ సంస్థలను వాడుకుంటున్నారనే విపక్షాల ఆరోపణలకు ఈ క్లీన్ చిట్ మరింత బలాన్ని చేకూర్చింది. భవిష్యత్తులో ఇలాంటి హై ప్రొఫైల్ కేసుల విషయంలో దర్యాప్తు సంస్థలు మరింత బాధ్యతాయుతంగా, రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా పనిచేయాల్సిన అవసరాన్ని రౌస్ అవెన్యూ కోర్ట్ తీర్పు గుర్తుచేస్తోంది. ఈ వ్యవహారంపై ప్రత్యర్థులు అధికార పార్టీని ప్రజల్లో ఎండగట్టే అవకాశాలున్నాయి.

**పరువు నష్టం దావా వేసే అవకాశం ఉందా?**

ఈకేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపడమే కాకుండా ఆయా పార్టీల తలరాతను మార్చింది కాబట్టి.. జైలుకు వెళ్లొచ్చిన కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కవిత సహా ఇతర నేతలు దర్యాప్తు సంస్థల మీద పరువు నష్టం దావా వేసే అవకాశం ఉంది. అయితే, మన దేశ చట్టాల ప్రకారం దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలపై ఇలాంటి దావాలు గెలవడం అంత సులభం కాదు. ఎందుకంటే తాము ప్రాథమిక సమాచారంగా అరెస్ట్ చేశామని కోర్టులో వాదించే అవకాశం ఉంది. ఇక డైరెక్ట్ గా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ మీద కాకుండా తమపై తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ ప్రత్యర్థులపై వీరంతా పరువు నష్టం దావా వేయవచ్చు. దీని ద్వారా తాము నిర్దోషులమని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళే అవకాశం ఉంది. ఒకవేళ సీబీఐ కావాలనే, ఎటువంటి ఆధారాలు లేవని తెలిసి కూడా రాజకీయ ఒత్తిళ్లతో తమను ఇబ్బంది పెట్టిందని వారు నిరూపించగలిగితే, 'మెలీషియస్ ప్రాసిక్యూషన్' కింద పరిహారం కోరవచ్చు. కానీ, కోర్టులో దర్యాప్తు సంస్థల దురుద్దేశాన్ని నిరూపించడం అత్యంత కఠినమైన ప్రక్రియ అని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

**కేజ్రీవాల్, కవితల నెక్స్ట్ స్టెప్ ఏంటి?**

ఈకేసులో భారీగా డ్యామేజ్ కాబడిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విక్టిమ్ కార్డు ప్లే చేసే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. "ప్రభుత్వం మమ్మల్ని కావాలనే టార్గెట్ చేసింది, సాక్ష్యాలు లేకపోయినా జైల్లో పెట్టింది" అని ప్రజల్లో సానుభూతి పొందేందుకు ఆప్, బీఆర్ఎస్ ప్రయత్నిస్తాయి. రాబోయే ఎన్నికల్లో ఇది వారికి ప్రధాన అస్త్రం అవుతుంది. మరోవైపు ఆధారాలు లేకుండా ఇన్ని రోజులు కీలక నేతలను జైల్లో ఉంచడంపై పార్లమెంటులో పెద్ద ఎత్తున చర్చ జరగొచ్చు. దర్యాప్తు సంస్థల అధికారాలకు కత్తెర వేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తాయి. ఈ విజయంతో ఆప్, బీఆర్ఎస్ నేతలు, కవిత శ్రేణులు మరింత ఉత్సాహంతో పని చేస్తారు. ఇతర విపక్ష పార్టీలు కూడా వీరితో చేతులు కలిపి కేంద్రంపై ఒత్తిడి పెంచే ఛాన్స్ లేకపోలేదు.

**సీబీఐ సుప్రీంకోర్టుకు వెళ్తుందా?**

సాధారణంగా ఇలాంటి హై-ప్రొఫైల్ కేసుల్లో దిగువ కోర్టు క్లీన్ చిట్ ఇస్తే, సీబీఐ, ఈడీలు హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసే అవకాశం 99% ఉంటుంది. కాబట్టి, ఈ ఊరట తాత్కాలికమా శాశ్వతమా అనేది పై కోర్టుల తీర్పుపై ఆధారపడి ఉంటుంది. ఇక ఈకేసులో ప్రజలు కొందరు న్యాయం గెలిచిందని భావిస్తుండగా, మరికొందరు వ్యవస్థలోని లొసుగుల వల్ల నిందితులు బయటపడ్డారని నమ్ముతున్నారు.

# పైరవీలకు చెక్.. సీనియారిటీకే మొగ్గు




ఏఐ జనరేటెడ్ ఫోటో

'ఎలాంటి పైరవీలు, లాబీయింగ్ లేకుండా.. సీనియార్టీ ప్రకారం ప్రతి ఒక్క ఐఏఎస్ నూ కలెక్టర్ గా నియమిస్తున్నాం. అక్కడ సమర్థవంతంగా పనిచేసిన అధికారులకు హెచ్ఓడీగా బాధ్యతలు అప్పగిస్తాం. అక్కడ కూడా ప్రభుత్వ ప్రయారిటీలకు అనుగుణంగా పని చేస్తే.. వారిని వివిధ శాఖలకు సెక్రెటరీలుగా అపాయింట్ చేస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తన సన్నిహితుల వద్ద చెప్పినట్లు తెలిసింది. తాజాగా చేపట్టిన ఐఏఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. తాజా ట్రాన్స్ ఫర్స్ లో 2019 బ్యాచ్ కు చెందిన ఆరుగురు ఐఏఎస్ లను వివిధ జిల్లాలకు కలెక్టర్లుగా నియమించారు. అంతకుముందు సదరు ఐఏఎస్ లు అదనపు కలెక్టర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లుగా పనిచేశారు. దీంతో ఆ తర్వాత బ్యాచ్ లకు చెందిన ఐఏఎస్ లు సైతం త్వరలోనే తమకు కూడా కలెక్టర్లుగా పనిచేసే అవకాశం వస్తుందనే ధీమాలో ఉన్నారు.

**కలెక్టర్ పోస్టు.. ఐఏఎస్‌ల డ్రీమ్**

ప్రతి ఐఏఎస్ అధికారి తన కెరీర్ లో జిల్లా కలెక్టర్ గా పనిచేయాలని డ్రీమ్ పెట్టుకుంటారు. ఎందుకంటే కలెక్టర్ ఆ జిల్లాకు బాస్. ఆయన కనుసన్నల్లోనే ప్రతి ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుంది. జిల్లా పాలనా యంత్రాంగం మొత్తం ఆయన ఆధీనంలో పనిచేస్తుంటుంది. దీంతో ఐఏఎస్ లు కలెక్టర్ గా పనిచేసేందుకు పోటీ పడుతుంటారు. సర్వీసులోకి వచ్చిన రెండు, మూడేళ్ల నుంచే ఆ పోస్టులో కూర్చునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు.

**నాటి సర్కారులో లాబీయింగ్‌కు ప్రయారిటీ**

బీఆర్ఎస్ హయాంలో కలెక్టర్ గా పనిచేయాలంటే సమర్థతతో సంబంధం లేకుండా పైరవీలు, లాబీయింగ్ చేసిన ఐఏఎస్ లకే ప్రయారిటీ ఇచ్చే వారనే విమర్శలు ఐఏఎస్ వర్గాల్లో ఉన్నాయి. 'గత సర్కారులో కేవలం లాబీయింగ్ చేసిన అధికారులకే కలెక్టర్లుగా పనిచేసే అవకాశం వచ్చేది. పాలనలో ఎంత సమర్థవంతంగా పనిచేసినా.. పట్టించుకునే వారు కాదు. దీంతో కొందరికి కలెక్టర్లుగా పనిచేసే అదృష్టం దక్కలేదు' అని ఓ సీనియర్ ఐఏఎస్ నాటి సర్కారులో ఎదుర్కొన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత సర్కారులో మాత్రం అందుకు విరుద్ధంగా సీనియార్టీ ప్రకారం ఐఏఎస్ లు అందరినీ కలెక్టర్ గా అపాయింట్ చేయడం శుభపరిణామం అని ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. 'బోయి విజయేంద్రకు ఐఏఎస్ గా 2006లో ప్రమోషన్ వచ్చింది.

సమర్థురాలైన అధికారిగా ఆమెకు పేరు ఉంది. కానీ, కేసీఆర్ హయాంలో ఆమెను కలెక్టర్ గా నియమించలేదు. ఆమె కంటే జూనియర్లు, నాన్ ఐఏఎస్ లను కలెక్టర్లుగా అపాయింట్ చేశారు. కానీ, రేవంత్ సర్కారులో మాత్రం ఆమెను మహబూబ్ నగర్ కలెక్టర్ గా నియమించారు. తాజాగా జరిగిన బదిలీల్లో ఆమె పనితీరును చూసి ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్సీ శాఖకు కమిషనర్ గా నియమించారు' అని ఓ ఐఏఎస్ అధికారి వివరించారు.

**కలెక్టర్‌గా పనిచేసిన వారికే సీఎస్‌గా చాన్స్!**

ప్రతి ఐఏఎస్ తన కెరీర్ చివరలో చీఫ్ సెక్రెటరీగా పనిచేసి రిటైర్డ్ కావాలని ఆశపడుతుంటారు.అయితే, ప్రభుత్వ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించాలంటే సదరు ఐఏఎస్ కు కలెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉందా? లేదా? అని చూస్తుంటారు. ఎందుకంటే కలెక్టర్ గా పనిచేసిన అనుభవమున్న అధికారికి ప్రభుత్వ స్కీమ్స్ అమలు, విపత్తుల నిర్వహణ ఎలా చేయాలో ఫీల్డ్ అనుభవం ఉంటుంది. దీంతో సీఎస్ హోదాలో ఉన్న అధికారి పాలనా యంత్రాంగాన్ని సులువుగా మానిటరింగ్, గైడెన్స్ చేస్తుంటారు.

# మత్తు దందా..!!

## పుష్ప రేంజ్ లో స్కెచ్ లు.. ఆటకట్టించిన పోలీసులు



**ఒడిశా :** గంజాయి స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. పుష్ప రేంజ్ లో స్కెచ్ లు వేసి మరీ దందా చేస్తున్నారు. వేలు కాదు లక్షలు కాదు.. ఏకంగా కోట్ల రూపాయల గంజాయిని సరిహద్దులు.. అవసరమైతే దేశాలు దాటించే స్తున్నారు. పోలీసుల కళ్లుగప్పి దందా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ అలాంటి ముఠాల ఆట కట్టిస్తున్నారు పోలీసులు. ఒడిశాలో ఏకంగా 200 కోట్ల రూపాయల విలువైన హాష్ ఆయిల్ ను పట్టుకున్నారు. మరోవైపు ఢిల్లీ ఎయిర్ పోర్టులో 23 కోట్ల రూపాయల విలువైన గంజాయిని పట్టుకున్నారు.పోలీసులు రాకుండా ఉండే చోటు.. దీన్ని గంజాయి హ్యాష్ ఆయిల్ తయారీ కేంద్రంగా ఎంచుకున్నారు స్మగ్లర్లు. ఒడిశాలోని జోలాపుట్ రిజర్వాయర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో పాడువ పోలీస్ స్టేషన్ పరిధిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హష్ ఆయిల్ తయారీ యూనిట్ ను పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో 1800 లీటర్లకు పైగా హాషీష్ ఆయిల్ ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ సుమారు రూ.200 కోట్లుగా అంచనా వేస్తున్నారు.ఇక హాష్ ఆయిల్ మాత్రమే కాదు.. అదే ప్రాంతంలో వెయ్యి కిలోలకుపైగా గంజాయిని కూడా పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ దాదాపు రూ.5 కోట్లుగా ఉంటుందని వెల్లడించారు. హాష్ ఆయిల్ తయారీకి ఉపయోగించే యంత్రాలు, డ్రమ్ములు, రసాయన పదార్థాలు, ఇతర సామగ్రిని కూడా సీజ్ చేశారు.ఈ యూనిట్ ఉన్న ప్రాంతం పూర్తిగా అడవి మధ్యలో ఉండటంతో అక్కడికి చేరుకోవడం పోలీసులకు సవాలుగా మారింది. రోడ్డు మార్గం లేకపోవడంతో ముందుగా పడవల ద్వారా జోలాపుట్ రిజర్వాయర్ దాటి, అనంతరం పలు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి పోలీసులు ఈ దాడి నిర్వహించారు. నిందితులకు సమాచారం లీక్ కాకుండా ప్రత్యేక వ్యూహంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు ఒడిశా పోలీసులు.ప్రాథమిక దర్యాప్తులో ఈ హష్ ఆయిల్ తయారీ కేంద్రానికి అంతర్రాష్ట్ర సంబంధాలు ఉన్నట్లు తేలింది. ప్రధాన సూత్ర ధారులను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వారిని త్వరలోనే అదుపులోకి తీసుకునే అవకాశముందని అధికారులు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతున్నందున పూర్తి వివరాలు వెల్లడించలేమని స్పష్టం చేశారు పోలీసులు. ఇక అదే జిల్లాలోని నంద్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో పెద్ద ఎత్తున గంజాయి రవాణా కేసును పోలీసులు వెలికితీశారు. 1143 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ సుమారు రూ.5 కోట్లుగా అంచనా వేశారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరిలో ఇద్దరు కొరాపుట్ జిల్లా సెమిలిగూడ ప్రాంతానికి చెందిన సరఫరా దారులు కాగా.. మరో ఇద్దరు హర్యానా రాష్ట్రానికి చెందిన రిసీవర్లు ఉన్నారు.మరోవైపు ఢిల్లీలో భారీగా హైడ్రోఫోనిక్ గంజాయి పట్టుబడింది. ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో అను మానాస్పదంగా అనిపించిన రెండు బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు సీఐఎస్ ఎఫ్ భద్రతా సిబ్బంది. బ్యాగ్ లో కొన్ని ప్యాకెట్లను గుర్తించారు. ఏమాత్రం అనుమానం రాకుండా.. ఆ ప్యాకెట్లను పార్సిల్ కవర్ల మాదిరిగా ప్యాక్ చేశారు. అంటే.. షాపింగ్ లో కొన్న వస్తువుల మాదిరిగా.. సిల్వర్ కవర్ల లో వాటిని ప్యాక్ చేశారు. స్కానింగ్ లో ఆ ప్యాకెట్లు కనిపిం చడంతో.. రెండు బ్యాగులను పూర్తిగా తనిఖీ చేశారు. అందులో ఉన్న ప్యాకెట్లను ఓపెన్ చేసి చూడగా షాక్ ..!! గుట్టుచప్పుడు కాకుండా హైడ్రోఫోనిక్ గంజాయిని వేర్వేరు ప్యాకెట్లుగా మార్చి.. అనుమానం రాకుండా తరలించే ప్రయత్నం చేశారు ఇద్దరు యువకులు.బ్యాంకాక్ నుంచి వస్తున్న ఆ ఇద్దరూ.. బ్యాంకాక్ లో 23 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని కొనుగోలు చేశారు. వాటిని అక్కడే ప్యాకెట్లుగా మార్చారు. వాటిని లగేజ్ బ్యాగుల్లో ఉంచి ప్యాక్ చేసి.. అనుమానం రాకుండా తరలిద్దా మనుకున్నారు. కానీ.. ఎయిర్ పోర్ట్ లో భద్రతా సిబ్బంది చేసిన తనిఖీలో అడ్డంగా దొరికిపోయారు...పట్టుబడ్డ గంజాయి విలువ ఏకంగా 23 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు అధికారులు. గంజాయిని సీజ్ చేసి.. ఇద్దరిపై ఎన్ డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు కస్టమ్స్ అధికారులు. ఢిల్లీకే తీసుకొస్తున్నారా..? ఢిల్లీ నుంచి ఇతర ప్రాంతాలకు ఎక్కడికైనా తరలించాలని ప్లాన్ చేశారా..? అనేది దర్యాప్తు చేస్తున్నారు అధికారులు.

# ఆదాయం ఎక్కువ.. పొదుపు సున్నా..

## జల్సాల మోజులో ఆర్థిక ఇబ్బందుల్లో డింక్ జంటలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** నేటి సమాజంలో 'డ్యుయల్ ఇన్ కమ్, నో కిడ్స్' విధానాన్ని అనేక జంటలు అనుసరి స్తున్నాయి. ముఖ్యంగా నగర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఈ పద్ధతిని ఎక్కువగా ఫాలో అవుతున్నారు. నేటి ఆధునిక జీవన శైలిలో అనేక జంటలు పిల్లల బాధ్యతలు, పెంచే ఖర్చుల నుంచి తప్పించుకునేందుకు ఈ డింక్ పద్ధతినే అనుసరిస్తున్నారు. ఇద్దరూ సంపాదించేవారు కావడం వల్ల ఆర్థికంగా ఎంతో బలంగా ఉంటామని వీరు భావిస్తుంటారు. అయితే ఆచరణలో మాత్రం చాలామంది డింక్ జంటలు నెలాఖరు వచ్చేసరికి నగదు కొరతను ఎదుర్కొంటు న్నారని ఆర్థిక నిపుణులు గుర్తిస్తున్నారు. కేవలం పిల్లలు లేనంత మాత్రాన- ఎక్కువ ఆదాయం ఉన్నంత మాత్రాన ఆర్థిక స్వేచ్ఛ లభిస్తుందనుకోవడం భ్రమ అని వారు హెచ్చరిస్తున్నారు.

**ఆదాయానికి మించి ఖర్చు.. ఆర్థిక ఇబ్బందుల్లో డింక్ జంటలు**

డింక్ జంటలు ఆర్థిక ఇబ్బందుల్లో పడటానికి ప్రధాన కారణం ఆదాయానికి మించి ఖర్చులు చేయడం, పొదుపుపై సరైన ప్రణాళిక లేకపోవడమే. సంపాదించే మొత్తాన్ని భవిష్యత్తు నిధిగా మార్చుకోకుండా విలాసవంతమైన ప్రయాణాలు, ఖరీదైన గ్యాడ్జెట్లు, జల్సాలకే వెచ్చిస్తున్నారు. ఒకరి ఖర్చులు మరొకరు పట్టించుకోకపోవడం, ఆదాయానికి తగినట్లుగా ఇంటి ఖర్చులను పంచుకోక పోవడం వల్ల కూడా వీరిలో ఆర్థిక క్రమశిక్షణ తప్పుతోంది. సంపాదన పెరగడం అంటే సంపద పెరగడం కాదని, ఆ సంపాదనలో ఎంత మిగిల్చి పెట్టుబడి పెట్టామన్నదే అసలైన సంపద అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.డింక్ జంటలు తమ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకో వాలంటే ఆదాయం - ఖర్చుల మధ్య సమతుల్యత పాటించడం తప్పనిసరి. ఇద్దరూ కలిసి ఒక ఉమ్మడి పొదుపు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం ప్రస్తుత భోగ భాగ్యాలకే ప్రాధాన్యత ఇస్తే, వృద్ధాప్యంలో పిల్లల మద్దతు లేని సమయంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చ రిస్తున్నారు. కాబట్టి అధిక ఆదాయం ఉన్నప్పుడు సరైన పెట్టుబడి మార్గాలను ఎంచుకోవడం ఉత్తమమని వారు హితవు పలుకుతున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..

## ఆర్టీసీ బస్సు-లారీ ఢీ.. 15 మందికి తీవ్ర గాయాలు



**సదాశివపేట,ఫ్లాష్ ఇండియా :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట NH 65పై బైపాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మూలమలుపు వద్ద ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్నాయి. జహీరాబాద్ నుంచి సదాశివపేట బస్టాండ్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, సదాశివపేట నుంచి జహీరాబాద్ వైపు వెళ్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు స్పందించి గాయపడ్డ వారిని అంబులెన్స్ లో సదాశి వపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. బస్ డోర్ పూర్తిగా ధ్వంసం కావడంతో డ్రైవర్ క్యాబిన్ నుంచి ప్రయాణికులను కిందకు దించారు.ఆర్టీసీ బస్సులు ప్రమాదాలకు గురవుతుండడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.



# నాకు రెండు సార్లు మోసం జరిగింది

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాజకీయాల్లో రాజ్యసభ రాజ్యసభ ఎన్నిక ఆసక్తిగా మారింది. రాష్ట్రం నుంచి రెండు స్థానాలకు జరగనున్న ఎన్నికలో అవకాశం కోసం టీ కాంగ్రెస్ లో తీవ్రమైన పోటీ కనిపిస్తోంది. అవకాశం దక్కితే చాలు గెలుపు ఖాయమనే అంచనాలతో ఈ చాన్స్ వదులుకోవద్దని పార్టీలోని సీనియర్లంతా ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సీనియర్ నేత వి.హనుమం తరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి పార్టీలో నా పనిని చూసి తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్టీలో పని చేసే వారికే అవకాశం ఉంటుందని మొన్ననే వికారాబాద్ లో జరిగిన డీసీసీ శిక్షణ తరగతుల్లో సీఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్ చెప్పారని పార్టీలో నేను పని చేస్తూనే ఉన్నానని కావాలని ఏమి అడగడం లేదన్నారు. నా ఎబిలిటి చూసి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ పదేళ్లలో అందరికంటే ఎక్కువ కేసులు నామీదే నమోదయ్యాయని అయినా నేను భయపడ లేదన్నారు. కాంగ్రెస్ సిపాయిగా, ఇందిరాగాంధీ కుటుంబానికి లాయల్ గా పని చేస్తున్న తనకు అధిష్టానం మీద, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మీద నమ్మకం ఉందన్నారు.

**చాలా మంది ఫోన్లు చేస్తున్నారు:**

రాజ్యసభ అవకాశంపై చాలా మంది కార్యకర్తలు నాకు ఫోన్లు చేస్తున్నారని అన్నారు. తనకు పోన్లు చేస్తున్న వారికి ఒక్కటే చెబుతున్నాను. మనం పని చేసుకుంటూ వెళ్దాం. మిగతాది హైకమాండ్ మీద వదిలేదామన్నారు. నా జీవితంలో ఎవరికి అన్యాయం చేయలదేని నాకు న్యాయం జరుగుతుందన్నారు. నాకు రెండు సార్లు అన్యాయం జరిగినా పార్టీ జెండానే మోస్తున్నానని అన్నారు. తనకు అవకాశం కోసం సీఎం రేవంత్ రెడ్డితో మల్లికార్జున ఖర్గేను కలిశానన్నారు. సోనియా గాంధీకి లేఖ రాశానన్నారు. గడిచిన పదేళ్లలో తనకు ఎలాంటి పదవి లేదని బీసీ బిడ్డనైన తనకు ఈసారి అవకాశం దక్కుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. నాకు జాతీయ రాజకీయాల్లో పరిచాయాలు ఉన్నాయని రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలంటే నేను ఢిల్లీలో ఉంటే మిగతా రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటానన్నారు. పార్టీ బలపడాలంటే బలమైన వ్యక్తులకు అవకాశం దక్కాలన్నారు.

# ప్రజల సమస్యలపైనే పనిచేస్తాం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఛత్తీస్ గఢ్ శాసనసభలో శనివారం ఓ చారిత్రాత్మక, భావోద్వేగపూరితమైన దృశ్యం ఆవిష్కృ తమైంది. దశాబ్దాల పాటు అడవుల్లో తుపాకీ పట్టి పోరాటం చేసిన సుమారు 120 మంది లొంగిపోయిన మావోయిస్టులు ప్రజాస్వామ్య దేవాలయం వంటి అసెంబ్లీని సందర్శించారు. ఈ సందర్భంగా వారందరికీ రాష్ట్ర డిప్యూటీ సీఎం విజయ్ శర్మ ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ సూచకంగా రెడ్ కార్పెట్ పరిచి, గులాబీ పూలు ఇచ్చి మరీ లోపలికి ఆహ్వానించారు. ఇందులో ఝీరామ్ ఘాట్ ఘటన మాస్టర్ మైండ్ గా భావిస్తున్న రూ.కోటి రివార్డు ఉన్న తక్కళ్లపల్లి వాసుదేవ రావు అలియాస్ రూపేష్ అలియాస్ ఆశన్న , రూ.25 లక్షల రివార్డు ఉన్న చైతూ లాంటి అగ్రశ్రేణి మాజీ కమెండర్లు ఉండటం విశేషం.మాజీ మావోయిస్టులు అసెంబ్లీ గ్యాలరీలో కూర్చుని సభానడకను, ప్రజాస్వామ్య ప్రక్రియను ఆసక్తిగా గమనించారు. సభాపతి ప్రత్యేకంగా వీరి రాకను సభలో ప్రకటించి అభినందించార. అయితే, ఈ పర్యటనకు ముందు రోజే డిప్యూటీ సీఎం విజయ్ శర్మ తన నివాసంలో వీరికి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం ప్రయోజనాలు పొందడానికి మార్చి 31, 2026 ఆఖరి తేదీ అని, ఆలోపు మిగిలిన వారు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని ప్రభుత్వం పిలుపు నిచ్చింది.

**తమ పట్ల ప్రభుత్వం వ్యవహరించే తీరు మార్పు ఉంది.. ఆశన్న**

అసెంబ్లీ సందర్శన వేళ మాజీ మావోయిస్టు అగ్రనేత ఆశన్న కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అడవుల్లో ఉన్నప్పుడు దేని కోసం అయితే పోరాడామో, ఇప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యల కోసం తమ శక్తిమేర పని చేస్తామని అన్నారు. తమ పట్ల ప్రభుత్వం వ్యవహరించే మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తోందని అన్నారు. జైల్లో ఉన్న మరికొందరు సహచరుల విడుదల గురించి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆలోచించన చేయాలని తక్కళ్లపల్లి వాసుదే వరావు అలియాస్ ఆశన్న అన్నారు.అనంతరం డిప్యూటీ సీఎం విజయ్ శర్మ మాట్లాడుతూ.. తుపాకీ పట్టిన చేతులతో మావోయిస్టులు రాజ్యాంగ పుటలను పట్టుకోవడం శుభపరిణామమని అన్నారు. ఆయుధాలు వీడితే చేరదీసి ఆదరి స్తామని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పునరావాస నిధుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేవని, ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా కేటాయిం చామని విజయ్ శర్మ వెల్లడించారు.

# బోర్డుకు లేఖ రాయనున్న తెలంగాణ

## ఏపీ.. ఈ నీటి ప్రాజెక్టులను వెంటనే ఆపేయాలి



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** విభజన చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఏపీ రూ.47,776.50 కోట్ల ప్రాజెక్టులను చేపట్టినా పట్టించుకోని కృష్ణా బోర్డు.. తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులపై మాత్రం అక్కసు వెళ్లగక్కుతున్నదని ప్రభుత్వం మండిపడింది. శ్రీశైలం ఆధారంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కోటాకు మించి నీటి మళ్లింపులకు చేపడుతున్న ఎస్ ఆర్బీసీ, తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులన్నీ కొత్తవేనని, విభజన చట్టంలోని 84(3)(II), 85(8)(d) సెక్షన్లను ఉల్లంఘించి నిర్మిస్తున్నదని పేర్కొంది. కృష్ణా జలాలను వినియోగించు కునేలా కృష్ణా పరీవాహకంలోనే ఆ ప్రాజెక్టులపై ముందుకు వెళ్తున్నామని తెలిపింది.

**ఈ ప్రాజెక్టులను వెంటనే ఆపేయాలి..**

ఏపీ 290 టీఎంసీల కృష్ణా జలాలను అవుట్ సైడ్ బేసిన్కు తరలించేలా కొత్త ప్రాజెక్టులను నిర్మిస్తున్నదని లేఖలో ఈఎన్సీ ఆరోపించారు. కర్నూలు, కడప జిల్లాల్లో తెలుగుగంగ కింద రెండో పంట కోసం 15 టీఎంసీలు, హంద్రీనీవా ఎక్స్‌టెన్షన్‌కు 6 టీఎంసీలు, హంద్రీనీవా కింద రెండో పంట కోసం 28 టీఎంసీలు, పరిశ్రమల అవసరాలు, చెరువులను నింపేందుకు, తాగునీటి కోసం 20.69 టీఎంసీలు, వెలిగొండ ప్రాజెక్టుకు 2.66 టీఎంసీలు, గాలేరు నగరి కింద రెండో పంట కోసం 26.6 టీఎంసీలు, గాలేరు నగరి లిఫ్టుకు 15.8 టీఎంసీల చొప్పున 114.75 టీఎంసీల తరలింపునకు ఏపీ ప్రాజెక్టులు చేప డుతున్నదని పేర్కొన్నారు. వాటితో పాటు వరి కపుడిశల స్కీమ్ (ఫేజ్ 1, 2) కింద 7.867 టీఎంసీలు, సాగర్ కుడి కాల్వ ఎక్స్‌టెన్షన్‌కు 78 టీఎంసీలు, గుంటూరు చానెల్ అదనపు ఆయకట్టుకు 1.3 టీఎంసీలు, శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ ఎక్స్‌టెన్షన్ కోసం 15 టీఎంసీలు, తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌తో 25 టీఎంసీలు, సాగర్ కుడి కాల్వ ద్వారా గుండ్లకమ్మ, మూసీ, పాలేరులకు 20 టీఎంసీలు, శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ కింద రెండో పంట కోసం 19 టీఎంసీలు, సిద్ధాపురం లిఫ్ట్ కింద 2 టీఎంసీలు, వేదవతి లిఫ్ట్‌కు 8.29 టీఎంసీల చొప్పున నీళ్లను తీసుకుపోయే ప్రాజెక్టులకు ఏపీ ప్లాన్ చేస్తున్నదని పేర్కొన్నారు. అవన్నీ బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా చేపడుతున్న వేనని తేల్చి చెప్పారు. బేసిన్‌లో ఉన్న రాష్ట్రాల అవసరాలు తీరకుండా.. ఔట్ సైడ్ బేసిన్‌కు తరలిస్తే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగు తుందని పేర్కొన్నారు. ఏపీకి ఉన్న కేటాయింపుల్లో 43 శాతం వరకు ఔట్ సైడ్ బేసిన్‌కు తరలిస్తున్నదని కృష్ణా ట్రిబ్యునల్ కూడా గుర్తించిందన్నారు. కాబట్టి, ఏపీ చేపడుతున్న ఆ అక్రమ ప్రాజెక్టులపై కృష్ణా బోర్డు దృష్టి సారించాలని, వాటిని చేపట్టకుండా ఏపీని నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త ప్రాజెక్టులు చేపట్టకుండా, విస్తరణలు చేయకుండా ఏపీని అడ్డుకోవాలన్నారు. ఏపీ ప్రాజెక్టుల విషయంపై కేంద్రానికి బోర్డు లేఖ రాయాలని ఆయన తేల్చి చెప్పారు.

# యుద్ధం మీరు మొదలు పెట్టారు..

**ఢిల్లీ :** తమ దేశ సార్వభౌమాధికారంపై జరిగిన ఈ దాడికి ప్రతిదాడి భీకర స్థాయిలో ఉంటుందని హెచ్చరించింది. "యుద్ధాన్ని మీరు ప్రారంభించి ఉండవచ్చు.. కానీ దీని ముగింపు మాత్రం మా చేతుల్లోనే ఉంటుంది" అని ఇరాన్ సైన్యం స్పష్టం చేసింది. ఎవరూ ఊహించని రీతిలో ఈ యుద్ధానికి ముగింపు పలుకుతామని, ఇజ్రాయెల్ మరియు అమెరికా దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ తీవ్రస్థాయిలో వార్నింగ్ ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇరాన్ దాడులు చేస్తుందని ముందే ఊహించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ నేరుగా పౌరుల సెల్ ఫోన్లకు అలర్ట్ సందేశాలను పంపుతూ, అందరూ సురక్షిత ప్రాంతాలకు సమీపంలో ఉండాలని ఆదేశించింది. క్షిపణి దాడులు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలను ముందస్తుగా సిద్ధం చేసేందుకు ఈ 'ప్రోయాక్టివ్ అలర్ట్' జారీ చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది.

**36 మంది విద్యార్థులు మృతి**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై బీకర దాడులు ప్రారంభించాయి. ఇరాన్ రాజధాని సహా దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి. తాజాగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానికి దాడులు చేసింది.. మినాబ్‌లోని స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది.. ఈ దాడిలో ఏకంగా 36 మంది విద్యార్థులు మృతి చెందారు. అంతే కాదు.. ఇరాన్‌లో చాలా ప్రదేశాలు బాంబుల దాడు జరిగాయని ఆ దేశ మీడియా సంస్థలు వెల్లడించాయి.ఇరాన్ మీడియా కథనాల ప్రకారం.. టెహ్రాన్‌లోని యూనివర్సిటీ స్ట్రీట్, జొంహౌరీ ప్రాంతాలపై క్షిపణులు పడినట్లు తెలుస్తోంది. ఉత్తర టెహ్రాన్‌లోని సెయ్యెద్ ఖండాన్ ప్రాంతంలో సైతం పేలుళ్లు సంభవించాయని టస్నీమ్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. నగరంపై పొగమంచు కమ్ముకున్న దృశ్యాలు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పశ్చిమ ఇరాన్‌లోని ఇలాం ప్రావిన్స్ సహా దేశవ్యాప్తంగా దాడులు జరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. పశ్చిమ ఇరాన్‌లో సైనిక లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ధృవీకరించింది. ఈ అంశంపై ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన చేసింది. ఈ దాడులు సైనిక, రక్షణ స్థావరాలపైనే కాకుండా పలు నగరాల్లోని పౌర మౌలిక సదుపాయాలనూ లక్ష్యంగా చేసుకున్నాయని ఆరోపించింది. ఈ చర్యను తీవ్రంగా ఖండించిన ఇరాన్, ఇది స్పష్టమైన దాడి చర్యగా పేర్కొంది. ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ సంయుక్త ఆపరేషన్‌పై స్పందిస్తూ, "ఇరాన్ పాలక వ్యవస్థ నుంచి ఉద్భవిస్తున్న తక్షణ ముప్పును నిర్మూలించడమే మా లక్ష్యం. అమెరికా ప్రజలను రక్షించడానికే ఈ పెద్ద స్థాయి సైనిక చర్య ప్రారంభించాం" అని అన్నారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారా స్థాయికి చేరుకున్నాయి.

# ఇరాన్ ప్రతీకార దాడులు ప్రారంభం..

- ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం
- ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు
- జ్రాయెల్‌పై 70 క్షిపణులు ప్రయోగం టెల్ అవీవ్‌లో మోగిన సైరన్లు
- ఇరాన్ ప్రతీకార దాడులు ప్రారంభం..
- ఇజ్రాయెల్‌పై 70 క్షిపణులు ప్రయోగం



**ఢిల్లీ :** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం జరుగుతోంది. శనివారం తొలుత ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా క్షిపణులతో విరుచుకుపడ్డాయి. ఇరాన్ అధ్యక్ష భవనంతో సహా అనేక ప్రాంతాల్లో బాంబ్ పేలుళ్లు సంభవించాయి. ఈ దాడుల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా తెలుస్తోంది.ఇదిలా ఉంటే ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్ పై బాలిస్టిక్ మిస్సైల్స్ తో విరుచుకుప డుతోంది. దాదాపు 70 మిస్సైల్స్ ప్రయోగించింది. దీంతో ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ ద్వారా అడ్డుకుంటోంది. ఓడరేవు నగరమైన బుషెహర్ పై ఇరాన్ దాడి చేసినట్లుగా తెలుస్తోంది. ఇక దేశమంతటా ఇజ్రాయెల్ సైరన్లు మోగిస్తోంది. టెల్ అవీవ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రజలు సురక్షిత ప్రదేశాలకు (బాంబు షెల్టర్లు) సమీపంలో ఉండాలని పేర్కొంది.ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని కార్యాలయం సమీపంలో క్షిపణుల దాడి జరిగింది. ఖమేనీ ఇల్లు, హెడ్ క్వార్టర్స్, రక్షణశాఖ, ఇంటెలిజెన్స్ శాఖ ఆఫీసు సమీపంలో దాడులు జరిగాయి. అయితే దాడులకు ముందే ఖమేనీ బంకర్ లోకి వెళ్లిపోయినట్లుగా వార్తలు వినిపి స్తున్నాయి. అయితే అనేక మంది సైనికులు మరణించినట్లుగా సమాచారం.

# మహా మాయగాడు..!!

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** "నేను సీఎంఓ (ముఖ్యమంత్రి కార్యాలయం) నుంచి మాట్లాడుతున్నాను.. వెంటనే నా ఫోన్ పే నంబర్ కు డబ్బులు పంపండి.. లేదంటే మీ ఉద్యోగాలు ఊడతాయి!" – ఇదీ ఒక ఘరానా మోసగాడు అధికారులను బెదిరించే తీరు. తెలంగాణలో పలువురు ప్రభుత్వ అధికారులను బురిడీ కొట్టించి, వారి నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన రాయబండి సూర్యప్రకాష్ అనే కేటుగాడిని రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు.రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కుంట్లూర్ గ్రామానికి చెందిన సూర్యప్రకాష్, గతంలో ఆఫీస్ బాయ్ గా పనిచేసేవాడు. అయితే, గుర్రపు పందేలు, బెట్టింగ్ లకు బానిసైన అతడికి వచ్చిన జీతం సరిపోలేదు. ఈజీ మనీ కోసం దొంగతనాలకు అలవాటు పడి జైలుకు కూడా వెళ్ళాడు. జైలు నుంచి బయటకు వచ్చాక తన రూటు మార్చి, ఏకంగా సీఎంఓ కార్యాలయ అధికారిగా అవతారమెత్తాడు. వార్తాపత్రికల ద్వారా అధికారుల ఫోన్ నంబర్లు సేకరించి, వారికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడేవాడు. అయితే ఇటీవల బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిడ్ మానేరు ప్రాజెక్టు డీఈఈ రఘుపతికి ఫోన్ చేసిన సూర్యప్రకాష్, తాను సీఎంఓ నుంచి మాట్లాడుతున్నానని చెప్పి డబ్బు డిమాండ్ చేశాడు. అనుమానం వచ్చిన రఘుపతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పన్నిన వ్యూహంలో భాగంగా, రఘుపతి నుంచి నేరుగా డబ్బులు తీసుకోవడానికి కొదురుపాకకు రాగానే పోలీసులు అతడిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కాగా పోలీసుల విచారణలో సూర్యప్రకాష్ ఒక గజదొంగ అని తేలింది. ఇతనిపై ఇప్పటికే సీసీఎస్ (CCS)లో రెండు కేసులు, సనత్ నగర్, సిద్దిపేట, జగిత్యాల పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇతనిపై రౌడీషీట్ కూడా ఉందని పోలీసులు గుర్తించారు. అధికారుల భయాన్ని ఆసరాగా చేసుకుని ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులపై దాడులను అరికట్టాలి




**జనగాం,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులు మరియు వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని కోరుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జనగామ శాఖ సభ్యులు జనగామ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు వినతిపత్రం సమర్పించారు.ఇటీవల బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్ లోని క్రేయాన్స్ హాస్పిటల్ మరియు ట్విన్ సిటీస్లోనీ బటర్ఫ్లై హాస్పిటల్లో చోటుచేసుకున్న దాడులు వైద్యులలో భయాందోళనలు సృష్టించాయని, ప్రజలకు నిరంతర వైద్యసేవలు అందించడంలో అంతరాయం కలిగిస్తున్నాయని ఐఎంఏ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులు వైద్యుల ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాకుండా, అత్యవసర వైద్యసేవలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఐఎంఏ నాయకులు తమ వినతిలో కింది డిమాండ్లు చేశారు:1. వైద్యులపై, వైద్య సిబ్బందిపై మరియు వైద్య సంస్థలపై దాడుల విషయంలో తెలంగాణ మెడికల్ సర్వీస్ పర్సనల్ అండ్ మెడికల్ సర్వీస్ ఇన్ స్టిట్యూషన్స్ చట్టం ప్రకారం వెంటనే ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలి. 2. దాడులకు పాల్పడిన నిందితులపై చట్టప్రకారం 3 నుండి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించేలా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ హామీ ఇవ్వాలని కోరారు .సమాజ హితం దృష్ట్యా వైద్యులకు భద్రత కల్పించడం అత్యవసరమని, ప్రజలకు నిరాటంకంగా వైద్యసేవలు అందేలా చట్టపరమైన రక్షణను అమలు చేయాలని ఐఎంఏ ప్రతినిధులు డీసీపీ గారిని కోరారు.ఈ వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలోఐఎంఏ జనగామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ జె. బాలాజీ,కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్,మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి .లవకుమార్ రెడ్డి,డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్,డాక్టర్ రంజిత్ కుమార్,డాక్టర్ స్వప్న రాథోడ్,డాక్టర్ విష్ణుశ్రీ తదితరులు పాల్గొన్నారు.వైద్యుల భద్రత – ప్రజల ఆరోగ్య భద్రత అనే నినాదంతో ఐఎంఏ తమ ఆందోళనను వ్యక్తం చేసింది.

# ఘనంగా టైలర్స్ డే




**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:**
ప్రపంచ టైలర్స్ డే కార్యక్రమాన్ని నల్గొండ పట్టణమేరు సంఘ భవనంలో అధ్యక్షుడు నామ రాంప్రసాద్ మేరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న మేరు కులస్తులకు మాత్రం ప్రభుత్వం నుంచి ఉపాధి అవకాశాలు రావడంలేదని అన్నారు. రెడీమేడ్ దుస్తులు ఆన్లైన్ షాపింగ్ కార్పోరేట్ వ్యవ స్థ వచ్చిన తర్వాత మేరు కులస్తుల జీవన విధానం చాలా దుర్మార్గ స్థితిలో ఉన్నదని, ప్రభుత్వం చొరవ తీసుకొని వృత్తిదారులకు జీవనోపాధి కల్పించాలని అన్నారు.అర్హులకు కుట్టు మిషన్లను ఉచితంగా ఇవ్వాలని,కార్పొరేషన్ పదవి జిల్లా వాసులకు ఇవ్వాలని వాలని అన్నారు.టైలర్ షాపులకు ప్రభుత్వం ఉచిత కరెంటు ఇవ్వాలని అన్నారు.అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాపర్తి వెంకటేశ్వర్లు,గుంటి రామకృష్ణ,మునగాల శంకర్,సంధ్య,మీనాక్షి,విజయలక్ష్మి,జగన్,ప్రకాష్,కిరణ్,రంగయ్య, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు



# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**వికారాబాద్,ఫ్లాష్ ఇండియా :** వికారాబాద్ పట్టణం గంగారం లో దివ్య అనే మహిళ కానిస్టేబుల్ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ధారూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న దివ్య అనే కానిస్టేబుల్ సూసైడ్ లెటర్ రాసి ప్రాణాలు తీసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దివ్య ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఎవరైనా వేధించారా అనే కోణంలో బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఆత్మహత్యకు ముందు దివ్య రాసిన లెటర్ గుర్తించారు. ఆ లెటర్ లో నా చావుకు ఎవరు కారణం కాదు. మెంటల్ స్ట్రెస్ తట్టుకోలేకనే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు రాసుకొచ్చింది. నాన్న ఉంటే బాగుండు అమ్మ.. నాన్న లేనందుకే నాకు ఇన్ని కష్టాలు. అమ్మ నేను నీకు భారం కాకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను. నన్ను క్షమించు అమ్మ అంటూ దివ్య రాసిన లెటర్ కన్నీళ్లు పెట్టిస్తోంది. కష్టపడి చదివి ఉద్యోగం సాధించి అర్ధాంతరంగా తనువు చాలించడంతో మహిళా కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.2020 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ దివ్య.. హైదరాబాద్ అంబర్ పేట్ లో కానిస్టేబుల్ శిక్షణ పొందింది. ఆరేళ్ల క్రితం తండ్రి మృతి చెందారు. దివ్య తల్లి జగదేవి. పోలీస్ హోంగార్డుగా పని చేసిన తండ్రి బాస్వరాజ్. ఎస్సై కావడానికి ఆసక్తి చూపిన దివ్య. బసవరాజ్ కు ముగ్గురు కూతుర్లు కాగా దివ్య మూడో కూతురు. దివ్య వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్ లో ఐదు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నది. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర కన్నీరు మున్నీరు అవుతున్నారు దివ్య బ్యాచ్ కు చెందిన మహిళా కానిస్టేబుళ్లు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వికారాబాద్ సీఐ రఘు కుమార్ తెలిపారు.



# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో

**మెదక్,ఫ్లాష్ ఇండియా :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో శనివారం మెదక్ జిల్లా టోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆర్డీవో రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరు, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీ టీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్ తో ఏఎన్ ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆర్డీవో స్పష్టం చేశారు.

# కల్తీ కేటుగాడు..!!

- ఎం.ఎస్.మఖ్తాలోని తయారీ కేంద్రంపై మెరుపు దాడి
- 4 వేల కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ నిల్వలు స్వాధీనం
- 20 లీటర్ల ఎసిటిక్ యాసిడ్, వెయ్యి కిలోల ఉప్పు
- 5 కిలోల పసుపు పొడి, గ్రైండింగ్ మిషన్లు స్వాధీనం



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** కల్తీకి కాదేదీ అనర్హం అన్నట్లుగా ఉంది కొంత మంది కేటుగాళ్ల వ్యవహార శైలి. జనం ఉపయోగించే ఆహార పదార్థాలను తమ స్వలాభాల కోసం యథేచ్ఛగా కల్తీ చేసేస్తున్నారు. మొన్నటికి మొన్న కల్తీ టీ పౌడర్ ను పట్టుకున్న పోలీసులు.. తాజాగా భారీగా కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. కల్తీ కేటుగాడ్ని అరెస్ట్ చేశారు.సబ్బులు, షాంపూలు మాత్రమే కాదు.. టీ పౌడర్, అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా కల్తీ చేసేస్తున్నారు. తాజాగా అల్లం వెల్లుల్లి పేస్ట్ కల్తీ చేసి దర్జాగా వ్యాపారం చేస్తున్న ఓ కేటుగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ఉదంతం ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. పక్కా సమాచారంతో ఖైరతాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఎం.ఎస్.మఖ్తా ప్రాంతంలోని ఒక తయారీ కేంద్రంపై మెరుపు దాడి నిర్వహించారు. 4 వేల కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. దాంతోపాటు 20 లీటర్ల ఎసిటిక్ యాసిడ్, వెయ్యి కిలోల ఉప్పు, 5 కిలోల పసుపు పొడి, గ్రైండింగ్ మిషన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు.

**ఆబిడ్స్‌కు చెందిన జసాని ఇల్యాన్ అరెస్ట్**

అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో.. ఆరోగ్యానికి హానికరమైన రీతిలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ తనిఖీల్లో ఆబిడ్స్ కు చెందిన జసాని ఇల్యాన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'జేజే ఫుడ్స్ ' పేరుతో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ పేస్ట్ ను బహిరంగంగా ప్లాస్టిక్ టబ్బులలో ఉంచడం వల్ల దుమ్ము, ధూళి, ఈగలు వచ్చి చేరాయి. అలాగే ఈ జేజే ఫుడ్స్ కాలం చెల్లిన FSSAI లైసెన్స్ ను వినియోగిస్తున్నట్లు పోలీసుల తనిఖీల్లో బయటపడింది. వేల కిలోలుగా తయారు చేస్తున్న ఈ కల్తీ పేస్ట్ ను హోటళ్లు, కిరాణా షాపులకు ఇల్యాన్ సరఫరా చేస్తున్నాడు.సాధారణంగా ఈ కల్తీ పేస్ట్ తయారీలో కుళ్లిపోయిన అల్లం, వెల్లుల్లితో పాటు బరువు పెరగడానికి టిటాన్ డయాక్సైడ్, గమ్ పౌడర్, ప్రమాదకరమైన సింథటిక్ రంగులను వాడుతుంటారు. నిల్వ ఉండటానికి అనుమతించిన దానికంటే ఎక్కువ స్థాయిలో ప్రిజర్వేటివ్స్ కలపడం వల్ల ఇవి విషతుల్యంగా మారుతాయి. పోలీసులు రైడ్ చేయని పక్షంలో ఆ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ నిల్వలు మార్కెట్లోకి వెళ్లి ఉండేది. ఫలితంగా వేలాదిమంది గ్యాస్ట్రిక్ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్, దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి బారిన పడే ప్రమాదం ఉండేదంటున్నారు పోలీసులు.మరోవైపు ఇల్యాన్ పై భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్ 318(4), 275 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కరెంటు మీటర్ రీడర్స్ కు పని దినాలు పెంచాలి



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్స్ పీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు వారి సమస్యల గురించి విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్,రాష్ట్ర నాయకులను కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగినది.విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్,డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో మీటర్ రీడర్స్ గా గత 15 సంవత్సరాల పై నుండి విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ తీసుకుంటూ లైన్మెన్ ల కింద పనులు చేసుకుంటూ ప్రాణాలు పణంగా పెట్టి స్తంభాలు ఎక్కి పూర్తి బాధ్యతతో పనులు చేస్తున్నారు విద్యుత్తు యజమాన్యం వీరిని గుర్తించి మీటర్ రీడింగ్ తోపాటు మిగతా 15 రోజులు కలిపి 30 రోజులు పని దినాలు కల్పించాలి,వారి యొక్క కోరిక న్యాయమైనది మీటర్ రీడర్స్ వారు రెండవ తారీకు నుండి కరెంటు మీటర్ల రీడింగ్ లు తీయడం బందు చేస్తూ హైదరాబాదులో ధర్నా చౌక్ దగ్గర ధర్నాకు పాల్పడుతున్న కార్మికులకు వెంటనే విద్యుత్ శాఖ యజమాన్యం వారు వెంటనే మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులను పిలిపించి వారికి సంబంధించిన న్యాయపరమైన విధులను అప్పగించాలని విద్యుత్ బిసి సంక్షేమ సంఘం కోరడమైనది. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి సంఘ నాయకులు కోచం మారయ్య, కోటేశ్వరరావు,విద్యుత్ శాఖ మీటర్ రీడర్స్ యూనియన్స్ నాయకులు మునీర్,శ్రీకాంత్, సైదా,అజయ్ నాయక్, మన్సూరలి,కోటేష్,నాగార్జున, కరుణాకర్ రెడ్డి,శ్రీను,వినోద్ కుమార్,రాము,మహేష్, నాగరాజు,ప్రశాంత్,శశిధర్,మేష నాయక్,మల్లేష్,కొంపెల్లి సైదులు తతిదరులు ఉన్నారు.

# దళితులపై దాడులు చేస్తే తగిన బుద్ధి చెప్తాం..

## మొండి కత్తి జానకమ్మ లింగయ్య కుటుంబాన్ని పమర్శించిన దళిత సంఘాలు



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన మొండి కత్తి జానకమ్మ లింగయపై 15 రోజుల క్రితం పెంపుడు కుక్కని రోడ్డుమీద తీసుకొని పోతుండగా అగ్ర వర్ణాలైనా జొన్నలగడ్డ స్వప్న రెడ్డి, కొత్త శీను దంపతులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో జానకమ్మ తీవ్రంగా గాయపడ్డారు.మొండి కత్తి లింగయ్య తక్షణమే పోలీస్ స్టేషన్ కెళ్ళి కేసు పెట్టారు.అప్పటి నుండి వారి కుటుంబం బిక్కుబిక్కుమంటూ భయపడుతూన్న తరుణంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న దళిత సంఘ నాయకులు అంతా మేమున్నామంటూ శనివారం లింగయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మొండి కత్తి లింగయ్య కుటుంబానికి ఏం జరిగినా ఊరుకునేది లేదని,దళిత సంఘ నాయకులంతా వారికి అండగా ఉంటామన్నారు.ఈ కేసును డిఎస్పీ వీలైనంత త్వరగా విచారించి దాడి చేసిన వ్యక్తులకు తగిన శిక్ష వేయాలని లేనిపక్షంలో దళిత సంఘాలన్నీ ఐక్యతగా ఉద్యమిస్తాయని దళిత సంఘ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట ఘరానా మోసం



**ఉప్పల్,ఫ్లాష్ ఇండియా :** డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని ఒక మహిళా మోసం చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రామంతాపూర్ చర్చి కాలనీకి చెందిన మరియమ్మ(50), అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని డబుల్ బెడ్ రూమ్స్, ప్రభుత్వ ప్లాట్లు, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని ఆశచూపి సుమారు 80 మంది వద్ద కోటి ఎనభై లక్షల రూపాయలు కాజేసినట్లు బాధితులు తెలిపారు.తన ఇంటి సమీపంలో ఉన్న చర్చికి వస్తూ వెళ్తూ ఉండేది. 2023 నుంచి 2024 వరకు రోజు చర్చికి వస్తున్న మహిళలను టార్గెట్ గా చేసుకుని నా బంధువు కలెక్టర్ అని చెప్తూ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రభుత్వ ప్లాట్లు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి ఫోన్ పే, క్యాష్ రూపంలో, ఆన్లైన్ రూపంలో డబ్బులు తీసుకుందని బాధితులు తెలిపారు. మరియమ్మ ఏదో సాకు చూపుతూ కాలాన్ని గడిపేయడంతో మోసాన్ని బాధితులు గుర్తించారు. ఉప్పల్ పోలీసులను బాధితులు ఆశ్రయించారు. ఈ ఘటనపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి మరియమ్మ అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఓడితే ఇంటికే పాకిస్తాన్



టీ20 వరల్డ్ కప్ లో ఇవాళ పాకిస్తాన్ కు డూ ఆర్ డై మ్యాచ్. గట్టిగా కష్టపడితే సెమీస్ లో పాకిస్తాన్ అడుగుపెట్టే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇంగ్లాండ్ చేతిలో శుక్రవారం న్యూజిలాండ్ మ్యాచ్ ఓడిపోయిన నేపథ్యంలో పాకిస్తాన్ జట్టుకు సెమీస్ ఛాన్సులు కాస్త పెరిగాయి. ఈ టోర్నమెంట్ భాగంగా ఇవాళ పాకిస్తాన్, శ్రీలంక మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ పై ఆతిథ్య శ్రీలంకపై భారీ విజయాన్ని నమోదు చేయాలి పాకిస్తాన్. అదే జరిగితే సెమీస్ పాకిస్తాన్ వెళ్లే ఛాన్స్ లు ఉంటాయి. ఈ మ్యాచ్ లో పాకిస్తాన్ మొదట బ్యాటింగ్ చేస్తే, శ్రీలంక పైన 65 నుంచి 70 పరుగుల తేడాతో విజయం సాధించాలని కథనాలు వస్తున్నాయి.ఒకవేళ శ్రీలంక మొదట బ్యాటింగ్ చేసి, పాకిస్తాన్ ఛేజింగ్ చేస్తే, 13 ఓవర్లలో టార్గెట్ ఎంత ఉన్న ప్ప టికీ ఫినిష్ చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. అలా జరిగితేనే నెట్ రన్ రేట్ విషయంలో పాకిస్తాన్ కు అడ్వాంటేజ్ ఉంటుంది. అదే సమయంలో న్యూజిలాండ్ కంటే మెరుగైన రన్ రేట్ సాధిస్తుంది. తద్వారా సెమీస్ కు పాకిస్తాన్ వెళ్లే ఛాన్స్ లు ఉంటాయి. అలా జరగకపోతే పాకిస్తాన్ ఇంటిదారి పట్టడం గ్యారెంటీ. అప్పుడు న్యూజిలాండ్ కు సెమీస్ ఛాన్స్ లు ఉంటాయి. మరి ఇలాంటి నేపథ్యంలో పాకిస్తాన్ ఎలా మ్యాచ్ ఆడుతుందో చూడాలి.

# భారత్ vs వెస్టిండీస్ హెడ్ టు హెడ్ రికార్డులు..



టీ20 ప్రపంచకప్ సూపర్ -8లో భాగంగా.. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడిగయంలో ఆదివారం ( మార్చ్ 1న) భారత్ వర్సెస్ వెస్టిండీస్ మ్యాచ్ తలప డనుంది. సెమీఫైనల్ కు వెళ్లాలంటే భారత్ ఈ మ్యాచ్ లో కచ్చితంగా గెలవాల్సిందే. వెస్టిండీస్ కు కూడా ఈ మ్యాచ్ చావోరేవో లాంటిది. ప్రత్యర్థి వెస్టిండీస్ కు మాత్రం గ్రూప్ దశలో స్కాట్లాండ్, ఇటలీతో మ్యాచ్ లు ఆడిన అనుభవం ఉండగా.. ఈ ఫార్మాట్లో టీమిడియా వర్సెస్ వెస్టిండీస్ మధ్య హెడ్ టు హెడ్ రికార్డులను ఒకసారి చూద్దాం..

**హెడ్ టు హెడ్ రికార్డులు:**

* భారత్, వెస్టిండీస్ 30 టీ 20 మ్యాచుల్లో తలపడ్డాయి..
* టీమిండియా 19 మ్యాచుల్లో విజయం..
* వెస్టిండీస్ టీమ్ 10 మ్యాచుల్లో గెలుపు..
* ఒక మ్యాచ్ లో మాత్రం ఫలితం రాలేదు..
* టీమిండియా స్వదేశంలో 8, వెస్టిండీస్ గడ్డపై 5, తటస్థ వేదికలపై 6 మ్యాచ్ ల్లో విజయం..
* విండీస్ జట్టు స్వదేశంలో 5, భారత గడ్డపై 2, తటస్థ వేదికలపై 3 మ్యాచుల్లో గెలుపు..

**వరల్డ్ కప్ లో పోటీ:**

* ప్రపంచకప్ టోర్నీల్లో భారత్, వెస్టిండీస్ మధ్య 4 సార్లు పోటీ
* వీటిలో భారత్ ఒక మ్యాచ్ గెలిస్తే.. వెస్టిండీస్ మూడింట్లో విజయం..
*విండీస్ జట్టుపై టీమిండియా అత్యధిక స్కోర్ 192, అత్యల్ప స్కోర్ 130..
* భారత జట్టుపై కరేబియన్ అత్యధిక స్కోర్ 196, అత్యల్ప స్కోర్ 129..
* టీ20ల్లో భారత్ దే వెస్టిండీస్ జట్టుపై పైచేయి.. అయినా వరల్డ్ కప్ లో మాత్రం విండీస్ దే అప్పర్ హ్యాండ్..

అయితే, జింబాబ్వేపై విజయం సాధించడంతో భారత జట్టు జోష్ మీద కనిపిస్తుంటే.. ఇదే ఊపులో వెస్టిండీస్ ను సైతం మట్టి కరిపించాలని టీమిండియా అభిమానులు కోరుకుంటున్నారు.



# ఆ ఆల్ రౌండర్ అవుట్?

టీ20 ప్రపంచకప్ లో భాగంగా కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో మార్చి 1న జరగనున్న భారత్, వెస్టిండీస్ మ్యాచ్ ఇప్పుడు ఒక 'క్వార్టర్ ఫైనల్'గా మారింది. జింబాబ్వే పై ఘనవిజయం సాధించి ఫామ్ లోకి వచ్చిన టీమిండియా.. సెమీస్ బెర్తు కోసం విండీస్ తో అమితుమీ తేల్చుకోనుంది. అయితే ఈ కీలక మ్యాచ్ కోసం టీమిండియా తుది జట్టులో కొన్ని ఆసక్తికర మార్పులు జరిగే అవకాశం ఉంది.జింబాబ్వేతో జరిగిన గత మ్యాచ్ లో ప్రయోగాత్మకంగా సంజూ శాంసన్ ను ఓపెనర్ గా పంపిన నిర్ణయం మంచి ఫలితాలను అందించింది. అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ మెరుపు ఆరంభాన్ని అందించాడు. ఇందులో ముఖ్యంగా ఓపెనర్ అభిషేక్ శర్మ (55) హాఫ్ సెంచరీతో సూపర్ టచ్ లోకి రావడం భారత్ కు పెద్ద ప్లస్ పాయింట్. దీన్ని బట్టి విండీస్ పై కూడా వీరిద్దరే ఇన్నింగ్స్ మొదలు పెట్టవచ్చు. ఇక మూడో స్థానంలో ఇషాన్ కిషన్, ఆపై కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు రానున్నారు.అయితే ఇప్పుడు మిడిల్ ఆర్డర్ వరుసలో ఓ కీలక మార్పు చర్చనీయాంశంగా మారింది. జింబాబ్వేపై తిలక్ వర్మ 16 బంతుల్లో 44 పరుగులు చేసి అదరగొట్టినప్పటికీ.. జట్టుకు లోయర్ ఆర్డర్ లో ఫినిషర్ అవసరం ఎక్కువగా ఉంది. టీం కారణాల వల్ల గత మ్యాచ్ కు దూరమైన రింకూ సింగ్ విండీస్ వంటి జట్లపై చివర్లో భారీ సిక్సర్లు కొట్టి ఫినిషర్ పాత్ర పోషించే అవకాశం ఉంది. అలాగే మరో మార్పు గమనించినట్లతే.. గత మ్యాచ్ లో పేలవంగా బౌలింగ్ చేసిన శివమ్ దూబే స్థానంలో వాషింగ్టన్ సుందర్ ను తీసుకోవచ్చు.భారత బౌలింగ్ ప్రస్తుతం జస్ప్రీత్ బుమ్రాపైనే ఎక్కువగా ఆధారప డుతోంది. అతనికి తోడుగా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య సహకరిస్తున్నాడు. శివం దూబే వేస్తున్న మీడియం పేస్ బౌలింగ్ భారీగా పరుగులు ఇస్తుండటం మేనేజ్మెంట్ ను కలవరపెడుతోంది. అలాగే వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లు తమ లయను అందుకోవాల్సి ఉంది. కుల్దీప్ యాదవ్ ను తుది జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, బ్యాటింగ్ డెప్త్ తగ్గకూడదనే ఉద్దేశంతో భారత్ ప్రస్తుత కాంబినేషన్ నే కొనసాగించే ఛాన్స్ ఉంది.

**వెస్టిండీస్‌పై భారత్ ప్లేయింగ్ XI (అంచనా):**

సంజూ సామ్ సన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ / రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే / వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, అర్ష్ దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా.

# ధోనికి ఝలక్..



టీమిండియా మాజీ కెప్టెన్, 'కెప్టెన్ కూల్' మహేంద్ర సింగ్ ధోనీకి ఊహించని షాక్ ఇచ్చింది జార్ఖండ్ రాష్ట్ర గృహనిర్మాణ బోర్డు . స్థలం విషయంలో ధోనీకి తాజాగా నోటీసులు జారీ చేసింది జార్ఖండ్ ప్రభుత్వం. రాంచీలోని హర్ము ప్రాంతంలో ఉన్న ఆయన నివాస స్థలాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.2009లో జార్ఖండ్ ప్రభుత్వం ధోనీ సాధించిన అద్భుత విజయాలకు గుర్తుగా.. హర్ము ప్రాంతంలోని ప్లాట్ నంబర్ H-(10)A ని కేటాయించింది. అయితే ఈ స్థలాన్ని కేవలం 'నివాస అవసరాల' కోసం మాత్రమే కేటాయించారు. కానీ ప్రస్తుతం అక్కడ ఒక దయాగ్నస్టిక్ సెంటర్ (నీబర్గ్ పల్స్ దయాగ్నస్టిక్స్) నడుస్తోంది. అంటే ఆ ప్లాట్ ను 'వాణిజ్య అవసరాల' కోసం వాడుతున్నారని బోర్డు గుర్తించింది. ఇది కేటాయింపు నిబంధనలను ఉల్లంఘించడమేనని బోర్డు స్పష్టం చేసింది.ఈ నోటీసుపై స్పందించేందుకు ధోనీకి బోర్డు 15 రోజుల గడువు ఇచ్చింది. ఈ కాలపరిమితిలోగా సరైన వివరణ ఇవ్వకపోతే.. ఆ ప్లాట్ కేటాయింపును రద్దు చేయాలని బోర్డు సిఫార్సు చేసే అవకాశం ఉంది. ఇలా కేవలం ధోనీకే కాకుండా.. ఇలాంటి నిబంధనలు ఉల్లంఘించిన మరికొందరికి కూడా నోటీసులు పంపినట్లు జార్ఖండ్ హౌసింగ్ బోర్డు అధ్యక్షుడు సంజయ్ లాల్ పాశ్వాన్ ధృవీకరించారు.హర్ములోని ఈ ఇల్లు ధోనీ అభిమానులకు చాలా ప్రత్యేకం. ఇంటి గోడలపై ఆయన పేరు, జెర్సీ నంబర్ 7, ఫేమస్ హెలికాప్టర్ షాట్, వికెట్ కీపింగ్ యాక్షన్ తో కూడిన చిత్రాలు ఇలా ఎన్నో ఉన్నాయి. ఇక్కడికి వచ్చే పర్యాటకులు దీనిని ఒక సెల్ఫీ పాయింట్ లా చూస్తారు. అయితే ధోనీ ప్రస్తుతం తన కుటుంబంతో కలిసి రాంచీలోని సిమాలియా రింగ్ రోడ్ లో ఉన్న భారీ ఫామ్ హౌస్ లో నివసిస్తున్నారు. హర్ములోని ఆస్తి ప్రస్తుతం ఆయన పాత నివాసంగా మాత్రమే ఉంది.ప్రస్తుతం ధోనీ త్వరలో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2026 సీజన్ కోసం సిద్ధమవుతున్నారు. ఇది ఆయనకు చివరి ఐపీఎల్ కావచ్చు అని ప్రచారం జరుగుతోంది. 2020లోనే అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ.. చెన్నై సూపర్ కింగ్స్ తరపున తన ఆటతో క్రికెట్ అభిమానులను అలరిస్తూనే ఉన్నారు.

## బిజినెస్




# ఇన్వెస్టర్ల హాట్ ఫేవరేట్ గా మారిన తేజస్ నెట్వర్క్

టాటా గ్రూప్ కు చెందిన టెలికాం ఎక్విప్ మెంట్ తయారీ సంస్థ తేజస్ నెట్ వర్క్ షేర్లు ప్రస్తుత స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్టర్ల హాట్ ఫేవరెట్ గా నిలిచాయి. ప్రస్తుతం ఇండియా వేగంగా డిజిటల్ విప్లవం దిశగా అడుగులు వేస్తుండగా.. స్వదేశీ టెక్నాలజీ ఉత్పత్తులకు డిమాండ్ భారీగా పెరిగింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మేక్ ఇన్ ఇండియా', 'పీఎల్ఐ' పథకాల ద్వారా దేశీయంగా టెలికాం పరికరాలను తయారు చేసే కంపెనీలకు విపరీతమైన ప్రోత్సాహం లభిస్తోంది. ఈ నేపథ్యంలో, తేజస్ నెట్ వర్క్ తన వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకుంటూ, భారీ ఆర్డర్లను దక్కించుకోవడంలో సక్సెస్ సాధించింది. ఫలితంగా మార్కెట్ ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ ఈ షేర్ వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారు.ఈ కంపెనీ షేర్ ధర పెరగడానికి ప్రధాన కారణం 5G నెట్ వర్క్ విస్తరణ. దేశవ్యాప్తంగా 5G సేవలను వేగవంతం చేసే క్రమంలో బీఎస్ఎన్ఎల్ వంటి ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ టెలికాం ఆపరేటర్ల నుండి కూడా తేజస్ నెట్ వర్క్ కు భారీ ఆర్డర్లు అందుతున్నాయి. టాటా సన్స్ ఈ కంపెనీలో ప్రధాన వాటాదారుగా ఉండటం వల్ల, మేనేజ్ మెంట్ పరంగా, ఆర్థికంగా ఈ సంస్థకు గట్టి భరోసా లభిస్తోంది. కేవలం దేశీయ మార్కెట్ మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆప్టికల్ నెట్ వర్కింగ్, వైర్ లెస్ ఉత్పత్తులకు ఉన్న డిమాండ్ ను తేజస్ నెట్ వర్క్ అందిపుచ్చుకుంటోంది. రాబోయే కాలంలో డేటా వినియోగం మరింత పెరగనుండటం, గ్రామ గ్రామానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలనే లక్ష్యాలు ఈ కంపెనీ వృద్ధికి ఇంధనంలా మారుతున్నాయి.కాగా ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. స్టాక్ మార్కెట్ లో స్వల్పకాలికంగా ధరల హెచ్చుతగ్గులు సహజమైనప్పటికీ, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు తేజస్ నెట్ వర్క్ ఒక మంచి అవకాశం అని చెబుతున్నారు. కంపెనీ యొక్క ఆర్డర్ బుక్ బలంగా ఉండటం, టాటా గ్రూప్ మద్దతు, భవిష్యత్తు టెక్నాలజీపై చేస్తున్న పరిశోధనలు ఈ షేర్ ను రేసులో ముందుంచుతున్నాయి. టెలికాం రంగంలో చైనా ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే ప్రపంచ దేశాల నిర్ణయం కూడా తేజస్ నెట్ వర్క్ వంటి సంస్థలకు అంతర్జాతీయంగా కొత్త ద్వారాలను తెరుస్తోంది.

# షాకిచ్చిన బంగారం, వెండి ధరలు..



పెళ్లిళ్లు, శుభకార్యాలకు ముహూర్తాలు మొదలైంది మొదలు.. బంగారం ధరలు కంటిన్యూగా పెరుగుతున్నాయి. గడిచిన 10 రోజుల్లో ఒకే ఒక్కసారి మాత్రమే ధరలు తగ్గాయి. శనివారం బంగారం, వెండి ధరలు కొనుగోలు దారులకు ఊహించని షాకిచ్చాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.3,160 పెరిగి రూ.1,64,730కి జంప్ అయింది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.2900 పెరిగి రూ.1,51,000కు చేరింది. 18 క్యారెట్ల బంగారం ధర కూడా భారీగా పెరగడం గమనార్హం. 10 గ్రాముల ధర రూ.2370 పెరిగి రూ.1,23,550కి పెరిగింది. ఈ నెల 19వ తేదీ నుంచి నేటి వరకూ 10 గ్రాముల బంగారం ధర రూ.10,530 నుంచి రూ.9650 మేర పెరగడంతో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేసేవారికి భారమేనని చెప్పాలి.వెండి విషయానికొస్తే.. 10 రోజులుగా రూ.3,00,000 వద్ద ఊగిసలాడుతోంది. ఈనెల 19న కిలో వెండి ధర రూ.2,70,000 ఉండగా.. నేడు ఈ ధర రూ.3,00,000కు చేరింది. శనివారం కిలో వెండిపై రూ.5000 పెరిగింది. మున్ముందు బంగారం, వెండి ధరల పెరుగుదలపై అంచనాలు వేయడం కష్టంగా మారుతోందని, ఇన్వెస్టర్లు ఎప్పుడు ఎలా నిర్ణయం తీసుకుంటారో తెలియడం లేదని మార్కెట్ల నిపుణులు చెప్తున్నారు. సో.. ఈ లోహాలతో చేసిన ఆభరణాలు కొనుగోలు చేసేవారు ధరలు ఇంకా తగ్గుతాయని ఎదురుచూడకుండా ఇప్పుడు కొనడం బెటరంటున్నారు.

# ఇన్స్టాలో ప్రాణాలు కాపాడే ఫీచర్..



ఇన్ స్టాగ్రామ్ టీనేజర్ ల ప్రాణాలు కాపాడేందుకు సరికొత్త ఫీచర్ తీసుకు వచ్చింది. టీనేజర్ లు ఎవరైనా ఆత్మహత్య గురించి లేదా స్వీయహాని లాంటి పదాలను పదే పదే వెతికితే వెంటనే తల్లిదండ్రులకు అలర్ట్ మెసేజ్ వెళుతుంది. ఇన్ స్టా మాతృ సంస్థ మెటా ప్రకారం.. ఇన్ స్టాలో ఎవరైనా సూసైడ్ సంబంధిత సమాచారం వెతికినట్టయితే వెంటనే సంబంధిత సమాచారం రాకుండా బ్లాక్ చేస్తుందని తెలిపింది. అంతే కాకుండా సెర్చ్ చేసినవారికి తక్షణసాయం కోసం హెల్ప్ లైన్ కు మళ్లిస్తుందని పేర్కొంది.అయినప్పటికీ పదేపదే సెర్చ్ చేస్తే వినియోగదారుడికి మరింత సహాయం అవసరం అని నేరుగా తల్లిదండ్రులకు సమాచారం అందిస్తుందని తెలిపింది. ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ కు లింక్ చేసిన ఈమెయిల్, కాంటాక్ట్ వివరాలు బట్టి ఈమెయిల్, టెక్స్ట్ మెసేజ్ లేదా వాట్సాప్ ద్వారా వార్నింగ్ మెసేజ్ పంపబడతాయని మెటా పేర్కొంది. అంతే కాకుండా తల్లిదండ్రులకు యాప్ లో సైతం నోటిఫికేషన్ వెళుతుందని తెలిపింది. ఈ ఫీచర్ వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలతో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి, వారిని హాని చేసుకోకుండా కాపాడటానికి ఉపయోగపడుతుందని పేర్కొంది. ఇక ఈ ఫీచర్ మొదట యూఎస్, యూకే, ఆస్ట్రేలియాలో అందుబాటులోకి వస్తుందని తెలిపింది.



# ఖాతాదారులకు అలర్ట్..

బ్యాంకు సెలవులు భారీగా ఉండనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్చి నెలలో బ్యాంకు సెలవుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం, మార్చిలో బ్యాంకులు 18 రోజులు మూసి ఉండనున్నాయి. చెక్ క్లియరెన్స్, డ్రాఫ్ట్ తయారీ లేదా రుణ సంబంధిత విధానాలు వంటి ఏదైనా ముఖ్యమైన పని కోసం మీరు వచ్చే నెలలో బ్యాంకును సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే, ముందుగా సెలవుల జాబితాను తనిఖీ చేయండి.RBI బ్యాంకు సెలవుల జాబితా ప్రకారం, మార్చి 2026లో అన్ని ఆదివారాలు, రెండవ, నాల్గవ శనివారాలు బ్యాంకులు క్లోజ్ ఉంటాయి. అదనంగా, RBI మార్చి 2, 3, 4, 13, 17, 19, 20, 21, 26, 27, 31 తేదీల్లో బ్యాంకు సెలవులను ప్రకటించింది. మార్చిలో ఐదు ఆదివారాలు ఉండటం గమనించదగ్గ విషయం, అంటే మార్చి 1, 8, 15, 22, 29 తేదీల్లో బ్యాంకులు మూసివేయబడతాయి. సెలవు రోజుల్లో ఆన్ లైన్ బ్యాంకింగ్ ద్వారా మీ కొన్ని ముఖ్యమైన పనులను నిర్వహించుకోవచ్చని గమనించడం ముఖ్యం.

మార్చిలో బ్యాంకు సెలవుల లిస్ట్

మార్చి 1 -ఆదివారం- దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్

మార్చి 2 – హోలికా దహన్ కారణంగా కాన్పూర్, లక్నోలోని బ్యాంకులకు సెలవు

మార్చి 3- హోలీ రెండో రోజు అలాగే బేలాపూర్, భోపాల్, డెహ్రాడూన్, గాంగ్ టక్, గౌహతి, హైదరాబాద్, జైపూర్, కోల్ కతా, ముంబై, నాగ్ పూర్, పనాజీ, పాట్నా, రాంచీ, విజయవాడలలో బ్యాంకులకు సెలవు

మార్చి 4- అగర్తల, అహ్మదాబాద్, ఐజ్వాల్, భువనేశ్వర్, చండీగఢ్, డెహ్రాడూన్, ఇంఫాల్, ఇటానగర్, జమ్మూ, కాన్పూర్, లక్నో, న్యూఢిల్లీ, పాట్నా, రాయ్ పూర్, రాంచీ, షిల్లాంగ్, సిమ్లాలోని బ్యాంకులు బంద్.

మార్చి 8 – ఆదివారం

మార్చి 13- చాప్చర్ కుట్ కారణంగా ఈ రోజుఐజ్వాల్ లో బ్యాంకులకు సెలవు.

మార్చి 14- నెలలో రెండవ శనివారం.. దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు.

మార్చి 15 -ఆదివారం సెలవు

మార్చి 17 – షబ్-ఎ-ఖాదర్ కారణంగా జమ్మూ అండ్ శ్రీనగర్ లలో బ్యాంకులకు సెలవు.

మార్చి 19- గుడి పడ్వా/ఉగాది పండుగ/తెలుగు నూతన సంవత్సర దినం. బేలాపూర్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ఇంఫాల్, జమ్మూ, ముంబై, నాగ్ పూర్, పనాజీ, శ్రీనగర్, విజయవాడలో బ్యాంకులు బంద్ .

మార్చి 20 -ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)/జుమాత్-ఉల్-విదా కారణంగా జమ్మూ, కొచ్చి, శ్రీనగర్, తిరువనంతపురం, విజయవాడలలోని బ్యాంకులకు సెలవు.

మార్చి 21 – రంజాన్-ఈద్ (ఈద్-ఉల్-ఫితర్) (షావల్-1)/ఖుతుబ్-ఎ-రంజాన్/సర్హుల్ కారణంగా కొచ్చి, సిమ్లా, తిరువనంతపురం, విజయవాడ మినహా అన్ని నగరాల్లో బ్యాంకులకు సెలవు.

మార్చి 22 – ఆదివారం సెలవు

మార్చి 26 -శ్రీరామ నవమి. ఈ కారణంగా అహ్మదాబాద్, ఐజ్వాల్, బేలాపూర్, చండీగఢ్, డెహ్రాడూన్, జైపూర్, కాన్పూర్, కోల్ కతా, లక్నో, ముంబై, నాగ్ పూర్, రాంచీ, సిమ్లాలోని బ్యాంకులకు సెలవు.

మార్చి 27 – శ్రీరామ నవమి (చైతి దాసైన్) సందర్భంగా భోపాల్, భువనేశ్వర్, గ్యాంగ్ టక్, హైదరాబాద్, పాట్నా, విజయవాడలలోని బ్యాంకులకు సెలవు.

మార్చి 28 – నెలలో నాల్గవ శనివారం.. అన్ని బ్యాంకులకు సెలవు


మార్చి 29- ఆదివారం

మార్చి 31- మహావీర్ జన్మకల్యాణక్/మహావీర్ జయంతి కారణంగా అహ్మదాబాద్, బేలాపూర్, బెంగళూరు, భోపాల్, చెన్నై, జైపూర్, కాన్పూర్, కోల్ కతా, లక్నో, ముంబై, నాగ్ పూర్, న్యూఢిల్లీ, పాట్నా, రాయ్ పూర్, రాంచీలలో బ్యాంకులకు సెలవు




# బాలీవుడ్ బిగ్ ప్రాజెక్ట్‌లో మీనాక్షి చౌదరి.!

టాలీవుడ్  లో అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగిన వారిలో మీనాక్షి చౌదరి ఒకరు. ఈ ఏడాది సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు నేరుగా బాలీవుడ్ కిలాడీ అక్షయ్ కుమార్ ప్రాజెక్ట్  లో చోటు సంపాదించుకుంది. 2006లో సంచలన విజయం సాధించిన కామెడీ థ్రిల్లర్ 'భాగమ్ భాగ్' సీక్వెల్  లో మీనాక్షి కథానాయికగా నటించబోతుండటం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్  గా మారింది.ప్రియదర్శన్ దర్శకత్వంలో వచ్చిన 'భాగమ్ భాగ్' అప్పట్లో ఒక ట్రెండ్ సెట్టర్. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్  ను ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈసారి దర్శకత్వ బాధ్యతలను రాజ్  శాండిల్యకు అప్పగించినట్లు తెలుస్తోంది. అక్షయ్ కుమార్ హీరోగా నటిస్తున్న ఈ కామెడీ ఎంటర్  టైనర్  లో మీనాక్షి చౌదరితో పాటు, 'ధురంధర్' సినిమాలో స్పెషల్ సాంగ్  తో ఆకట్టుకున్న ఆయేషా ఖాన్ కూడా మరో హీరోయిన్  గా నటించనుందట. కాగా మీనాక్షి ప్రస్తుతం తెలుగులో నాగచైతన్య సరసన 'వృషకర్మ' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. అటు సౌత్  లో టాప్ హీరోలతో నటిస్తూనే, ఇటు బాలీవుడ్  లో అక్షయ్ కుమార్ వంటి స్టార్ హీరో సినిమాతో ఎంట్రీ ఇవ్వడం మీనాక్షికి పెద్ద ప్లస్ కానుంది. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని సమాచారం. కామెడీ టైమింగ్  కు కేరాఫ్ అడ్రస్  గా నిలిచే ఈ సీక్వెల్  లో మీనాక్షి ఎలాంటి పాత్రలో కనిపిస్తుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# ఓటిటీలోకి 'గాంధీ టాక్స్'..

ఇండియన్ సినిమాలో మాటలు లేని సినిమాలు రావడం చాలా అరుదు. ఒకప్పుడు కమల్ హాసన్ 'పుష్పక విమానం'తో సృష్టించిన ప్రభంజనం మనందరికీ తెలిసిందే. మళ్ళీ ఇన్నాళ్లకు అదే జానర్ లో వచ్చిన ప్రయోగాత్మక చిత్రమే 'గాంధీ టాక్స్' . మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, వైవిధ్య నటుడు అరవింద స్వామి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సైలెంట్ డ్రామను.. దర్శకుడు కిషోర్ పాండురంగ్ బేలేకర్ తెరకెక్కించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ నిర్మించింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు ప్రాణం పోశారు. అయితే ఈ చిత్రం తాజాగా ఓటిటీ ప్లాట్ ఫామ్ లోకి అడుగుపెట్టింది.ఈ సినిమా డిజిటల్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా, ప్రస్తుతం ఈ సినిమాను చూడాలంటే కేవలం సబ్ స్క్రిప్షన్ ఉంటే సరిపోదు. ఇది 'రెంటల్' పద్ధతిలో అందుబాటులో ఉంది. అంటే, ప్రైమ్ సబ్ స్కైబర్లు కూడా అదనంగా కొంత మొత్తం చెల్లించి మాత్రమే ఈ సినిమాను చూడగలరు. ఇక తమిళనాడులో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా, తెలుగులో ఆశించిన స్థాయిలో ఆదరణ పొందలేదు. కానీ ఓటిటీలో ఇలాంటి ప్రయోగాత్మక చిత్రాలకు మంచి స్పందన లభిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. కొన్ని వారాల తర్వాత ఇది రెంటల్ ఫ్రీగా, అంటే సాధారణ సబ్ స్క్రిప్షన్ తోనే అందరికీ అందుబాటులోకి రానుంది. అంతవరకు ఆగలేని వారు రెంట్ చెల్లించి విజయ్ సేతుపతి, అరవింద స్వామిల అద్భుత నటనను వీక్షించవచ్చు.

# హీరోకు తగ్గ విలన్..?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ స్పిరిట్ పై సినీ ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మోస్ట్ వైలెంట్ స్టోరీస్ డైరెక్టర్ సందీప్ రెడ్డి Vanga ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. 'యానిమల్' తర్వాత సందీప్ – ప్రభాస్ కాంబినేషన్ లో వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఇండియన్ సినిమా వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. తాజాగా చిత్రబృందం బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఫస్ట్ లుక్ ను విడుదల చేసింది.సోషల్ మీడియాలో విడుదలైన ఈ పోస్టర్ లో వివేక్ ఒబెరాయ్ నోట్లో సిగార్, చేతిలో ఆయుధంతో గంభీరంగా కనిపించారు. ఈ లుక్ చూసిన అభిమానులు ఆయన పాత్ర ప్రతినాయకుడిగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అధికారికంగా కథ వివరాలు బయటకు రాకపోయినా, ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. "మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో" అనే క్యాప్షన్ తో పోస్టర్ విడుదల కావడంతో సోషల్ మీడియాలో భారీ చర్చ మొదలైంది. ఇప్పటికే ప్రభాస్ ఫస్ట్ లుక్ కు అదిరిపోయే రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఇప్పుడు వివేక్ ఒబెరాయ్ లుక్ ఆ హైప్ ను మరింత పెంచింది.




# 'హాట్ స్పాట్ 2 మచ్'..

2024లో విడుదలైన 'హాట్ స్పాట్' చిత్రం తన విభిన్నమైన కథాంశంతో, సామాజిక అంశాలపై సంధించిన ప్రశ్నలతో 'ఆహా' ఓటిటీలో భారీ రెస్పాన్స్ అందుకున్న సంగతి తెలిసిందే. అదే ఊపుతో ఇప్పుడు దర్శకుడు విఘ్నేష్ కార్తిక్ ఈ సిరీస్ కు సీక్వెల్ ను సిద్ధం చేశారు. 'హాట్ స్పాట్ 2 మచ్' పేరుతో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 27 నేరుగా డిజిటల్ ప్లాట్ ఫామ్ లో విడుదలయ్యింది. సమకాలీన సమాజంలోని సున్నితమైన అంశాలను వినోదభరితంగా చూపిస్తూనే, ఆలోచింపజేసే ప్రయత్నం చేశామని చిత్ర యూనిట్ చెబుతోంది.ఈ సీక్వెల్ లో ఒక భారీ స్టార్ కాస్ట్ అలరించబోతోంది. ప్రముఖ నటి ప్రియా భవాని శంకర్, సీనియర్ నటులు ఎం.ఎస్. భాస్కర్, తంబి రామయ్యలతో పాటు యువ నటులు అశ్విన్ కుమార్, ఆదిత్య భాస్కర్ కీలక పాత్రల్లో నటించారు. మోజ్విత్-మోవిహాన్ సమర్పణలో అనిల్ రెడ్డి ఎం, ముని చంద్రారెడ్డి ఎన్, ఇందుకుమార్ ఎం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. మొదటి భాగంలో నాలుగు భిన్నమైన కథలను ఒకదానితో ఒకటి ముడిపెడుతూ చూపించిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో భాగంలో అంతకు మించిన డోస్ ఉంటుందని '2 మచ్' అనే టైటిల్ తోనే హింట్ ఇచ్చారు. వివాదాస్పదంగా అనిపించినా, వాస్తవాలకు దగ్గరగా ఉండే కథలను ఎంచుకోవడంలో విఘ్నేష్ కార్తిక్ సిద్ధహస్తుడు. మరి ఈ సీక్వెల్ కూడా మొదటి భాగం లాగే 'ఆహా'లో రికార్డ్ వ్యూస్ సాధిస్తుందో లేదో చూడాలి.

# రోల్ ఏంటో తెలుసా..?



టాలీవుడ్ బాక్సాఫీస్ సుల్తాన్ మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో ప్రాజెక్ట్ కన్‌ఫామ్ అయిన విషయం తెలిసిందే.. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ KVN ప్రొడక్షన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ చిత్రంలో చిరంజీవి భార్య పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి, ఆయన కూతురిగా మలయాళ సెన్సేషన్ అనశ్వర రాజన్ నటించనున్నట్లు సమాచారం. అయితే తాజా సమాచారం ప్రకారం ఒక క్రేజీ అప్‌డేట్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.నటుడిగా కెరీర్ ప్రారంభించి, స్టార్ ప్రొడ్యూసర్‌గా ఎదిగిన బండ్ల గణేష్, చాలా కాలం తర్వాత మెగాస్టార్ తో ఈసినిమాలో ఒక కీలక పాత్ర పోషించబోతున్నారట. చిరంజీవికి వీరాభిమాని అయిన బండ్లన్న, బాస్ సినిమాలో కనిపిస్తే ఆ రచ్చే వేరుగా ఉంటుందని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. మరి ఈ సినిమాలో బండ్ల గణేష్ పాత్ర చాలా ఫన్నీగా ఉండబోతోందా లేక సీరియస్ రోలా అన్నది సస్పెన్స్‌గా ఉన్నప్పటికీ, ఆయన మార్క్ డైలాగ్ డెలివరీ మాత్రం పక్కా అని తెలుస్తోంది. గతంలో 'వాల్తేరు వీరయ్య'తో మెగాస్టార్‌కు వంద కోట్ల వసూళ్లు అందించిన దర్శకుడు బాబీ, ఈసారి అంతకు మించిన యాక్షన్ డ్రామాను సిద్ధం చేశారు. ఇక బండ్ల గణేష్ ఎనర్జీ, బాబీ టేకింగ్, మెగాస్టార్ గ్రేస్.. ఇవన్నీ కలిస్తే సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద పూనకాలు రావడం ఖాయం.



# సందీప్‌తో మిరాయ్ బ్యూటీ!

'అశోకవనంలో అర్జున కల్యాణం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రితికా నాయక్.. హాయ్ నాన్న మూవీలో క్లైమాక్స్ లో ఎంట్రీ ఇచ్చి ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత మిరాయ్ తో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది. అందం, అభినయంతో కుర్రాళ్లను సైతం ఆకట్టుకుని బిగ్ సక్సెస్ అందుకుంది. ప్రజెంట్ ఈ అమ్మడు వరుస ఆఫర్లు అందుకుంటుంది. ప్రస్తుతం డ్యూయెట్, కొరియన్ కనకరాజు మూవీస్ లో నటిస్తున్నారు. ఇప్పుడు మరో ఆఫర్ అందుకుంది రితికా. టాలీవుడ్, కోలీవుడ్ లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. ఈ ఏడాది పొలిటికల్ యాక్షన్ డ్రామా 'పవర్ పేట'తో రాబోతున్నాడు. ఈ మూవీలో సందీప్ సరసన 'మిరాయ్' బ్యూటీ రితికా నాయక్ హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లు టాక్. దీనికి రౌడీ ఫెలో, చల్ మోహన్ రంగ్ మూవీస్ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా... 70 ఎంఎం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రావాల్సి ఉంది.




# వరలక్ష్మి 'సరస్వతి' కోసం

వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి వరలక్ష్మి శరత్ కుమార్. ఆమె లీడ్ రోల్ లో నటిస్తున్న సరికొత్త చిత్రం 'సరస్వతి'. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక బిగ్ అప్ డేట్ ను వరలక్ష్మి సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ ను లేడీ సూపర్ స్టార్ నయనతార విడుదల చేయనున్నారు.నయనతార వంటి స్టార్ హీరోయిన్ తన సినిమా పాటను లాంచ్ చేయడంపై వరలక్ష్మి ఎంతో ఎగ్జైట్ మెంట్ గా ఉన్నారు.. 'మా క్వీన్ నయనతార మార్చి 1వ తేదీ ఉదయం 10:04 గంటలకు 'సరస్వతి' ఫస్ట్ సింగిల్ ను లాంచ్ చేయబోతున్నారని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. నా పట్ల, ఈ సినిమా పట్ల మీరు చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు మేడమ్' అంటూ వరలక్ష్మి ఎమోషనల్ పోస్ట్ చేశారు. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే థమన్ – వరలక్ష్మి కాంబినేషన్ లో వచ్చిన 'క్రాక్' వంటి సినిమాల పాటలు ఎంత పెద్ద హిట్ అయ్యాయో తెలిసిందే. ఇప్పుడు 'సరస్వతి'తో మరోసారి వీరిద్దరూ మ్యాజిక్ చేయబోతున్నారని తెలుస్తోంది. నయనతార చేతుల మీదుగా విడుదల కాబోతున్న ఈ పాట సోషల్ మీడియాలో భారీ వ్యూస్ సాధించడం ఖాయమని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# 30 మిలియన్ మార్క్ టచ్ చేసిన ఆయా షేర్




నాచురల్ స్టార్ నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. గతంలో నాని, శ్రీకాంత్ కాంబోలో దసరా అనే సినిమా వచ్చి అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో మొదటి నుండే ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తీసిపోకుండా ఇప్పటివరకు ఈ సినిమా నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అలరించాయి. తాజాగా ఈ మూవీ బృందం ఈ సినిమా నుండి ఆయా షేర్ అంటూ సాగే మంచి మాస్ బీట్ లిరికల్ వీడియోను విడుదల చేసింది.దీనికి విడుదల అయిన తర్వాత నుండే మంచి రెస్పాన్స్ జనాల నుండి లభించడం మొదలైంది. ఈ సాంగ్ ఎన్నో కొత్త రికార్డులను కూడా సృష్టిస్తూ ముందుకు వెళుతుంది. తాజాగా ఈ సాంగ్ 30 మిలియన్ వ్యూస్ ను సొంతం చేసుకుంది. అలాగే 888k లైక్స్ ను కూడా అందుకుంది. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్ లో ట్రెండింగ్ లో కొనసాగుతున్నట్లు ఈ మూవీ యూనిట్ ప్రకటించింది. ఈ సాంగ్ కి ప్రేక్షకుల నుండి ఏ రేంజ్ రెస్పాన్స్ లభిస్తుందో, ఇందులో నాని వేసిన మాస్ స్టెప్పులకి కూడా అదే స్థాయి ఆదరణ దక్కుతుంది.ప్రస్తుతం ఈ సాంగ్ కి వస్తున్న వ్యూస్ ను బట్టి చూస్తే మరో ఒకటి, రెండు రోజుల్లో 50 మిలియన్ టచ్ చేసే అవకాశం చాలా వరకు ఉంది. అనిరుద్ రవిచంద్రన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తూ ఉండగా మోహన్ బాబు, సంపూర్ణేష్ బాబు, సోనాలి కులకర్ణి తదితరులు ముఖ్యపాత్రల్లో కనిపించబోతున్నారు. సుధాకర్ చెరుకూరి ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఆగస్టు 21వ తేదీన ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**